గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 273 :: హైద్రాబాద్: 5-11-1960 శనివారం :: 4 పేజీలు: 7 సయాపైసలు

రష్యా నాయకత్వం మార్పుపై పదంతులు

వియన్నా, నవం 4: అమెరికావర్గాలు పేర్కొన్న రష్యా నాయకత్వపు మార్పు వదంతులు నిరాధారమైనవనీ అవి అభూతకల్పనలనీ యిక్కడి సోవియట్ రాయబార కార్యాలయం ప్రకటించినది. కృశ్చేవ్ స్థానే మాజీ ప్రధాని మాలెంకోవ్ అధికారానికి వచ్చాడని ముందుగా వచ్చిన వదంతులు పేర్కొన్నవి. మాలెంకోవ్ ప్రస్తుతం ఎక్కడ ఉన్నదీ తెలియడంలేదు. అక్టోబర్ 25 తరువాత కృశ్చేవ్ ఎక్కడఉన్నదీ కూడ తెలియడంలేదు. మాస్కోలోని పశ్చిమ రాజ్యాల వారు కూడ ఆ వదంతుల్ని ఖండించారు.

రెండంతస్తుల బంగ్లా వేలం

హైదరాబాద్, నెహరూకు ఎడమవైపు సి మెంట్ రోడ్డు మీద ఇ. యి. ఎస్ అస్పత్రి సమీపమునగల అందమైన రెండంతస్తుల బంగ్లా నెంబర్లు 7-1-405 నుండి 500 వరకు గలది మరియు రెండంతస్తుల మర్చిల భవనము నెంబరు 7-1-501 నుండి 506 వరకు గలది 6-11-1960 ఆదివారం ఉదయం 10-0 గంటకు వేరువేరుగా న్యూ సర్వీస్ పార్టిస్ట్ గవర్నమెంటు అడ్డిక్స్, గుల్జార్ పహాడ్, కాలిక్మాన్ వారికే వేలం వేయబడును.

గమనిక: వేలం అయిన వెంటనే దుకాణముల కిరాయనామా వేరువేయబడును.

6-11 ఏండ్ల మధ్య వయస్సుగల పిల్లలకు నిర్బంధోచితవిద్య

తృతీయప్రణాళిక విజయానికై నాలుగు అంశాలకార్యక్రమం

రాష్ట్ర విద్యామంత్రుల సమావేశంలో కేంద్ర విద్యామంత్రి డా॥ శ్రీమాలి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 4

"మన దేశంలో విద్యారంగంలో అభివృద్ధికి అనేక అవకాశాలూ ఉన్నాయి; క్లిష్టమైన సవాళ్ళూ ఎదురు అవుతున్నాయి. ప్రజాస్వామిక పరిపాలనా విధానం ఫలితంగా అభివృద్ధికి యీ అవకాశాలు లభిస్తున్నాయి. జాతీయ పునర్నిర్మాణంకోసం మనం ఎన్నో క్లిష్టమయిన సవాళ్ళను ఎదుర్కోవలసి వస్తోంది." అని కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీ మాలి యీవేళ ఇక్కడ విజ్ఞాన భవనంలో రాష్ట్రవిద్యామంత్రుల మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

ఇప్పుడు ముగింపుకు రాబోతున్న ద్వితీయ ప్రణాళికతో, వైద్యా సౌకర్యాల విస్తరణ కార్యక్రమంలో మనం ఒక అడుగుముందుకు వేసినట్లు కాగలదనీ, 6-11 ఏళ్ళ మధ్యవయస్సుగల పిల్లలలో నూరింట 60 మంది 11-14 ఏండ్ల మధ్యవయస్సుగల పిల్లలలో నూరింట 22.6 మంది, సెకండరీ దశలో నూరింట 12 మంది బళ్లలో చదువుతున్నారని, యీ 5 ఏండ్లలో విద్యార్థుల సంఖ్యలో యెంతో పెరిగిందనీ, డాక్టరు శ్రీ మాలి అన్నారు. అయితే ఇంతవరకు జరిగినకృషి అద్యతన భావిలో మనం సాగించ వలసిన కృషికి సూచిక మాత్రమేనని ఆయన వ్యక్తంచేశారు.

తృతీయ ప్రణాళికను నికరపరిచే సమయంలో యీ మహాసభ సమావేశం కావడమువల్ల దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందనీ, విద్యాభివృద్ధికి ఆర్థికవనరులు పరిమితముగా ఉన్నందువల్ల అన్యోన్య సంప్రదింపుల ద్వారా సమన్వితకృషి సాగించవలసిన ఆవశ్యకత మరింత అధికమయిందనీ డాక్టరు శ్రీమాలి నొక్కివెప్పారు. సమాజం అంతా విద్యాభివృద్ధి ఆవశ్యకతను గుర్తించి అందరూ యువతరం వారి విద్యకోసం త్యాగాలు చేసేట్టు దేశంలో తగిన సామాజికవాతావరణాన్ని సృష్టించడము అవసరం అని మంత్రి అన్నారు. ఆర్థికంగా మనకు పరిమితులు అయితే వున్నాయో వాటిని అన్నిటినీ, సమర్థవంతమయి పటిష్టమయిన వ్యవస్థను రూపొందించుకోవడం ద్వారానూ, సృజనాత్మకమయిన ధీశక్తితో పాఠశాలలలోను విద్యావ్యవస్థలోను మేలిరకం పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారానూ, కూడ తీసుకోవలసి ఉంటుంది. ముఖ్యంగా సమాజం యొక్క సంపూర్ణమైన సహకారమే. శ్రద్ధాపక్తులను సమీకరించడం ద్వారా మనం ఈ ఆర్థికలోపాన్ని పరిహారం చేసుకోవలసి ఉంటుంది.

తృతీయ ప్రణాళికలో చేర్చిన అతి ముఖ్యమయిన కార్యక్రమం, 6-11 ఏండ్లలోపు పిల్లలకు సార్వజనీన ఉచిత నిర్బంధవిద్యను ప్రవేశపెట్టడం. ప్రతి శిశువుకు చదువుకొనే హక్కుఉందని గుర్తించి, ఆ సాంఘిక న్యాయాన్ని సాధించేందుకు రూపొందించిన ఒక అత్యవసరమయిన పరిమితచర్య ఇది. అయినా మన రాజ్యాంగంలోని ఆదేశసూత్రాలను అమలు జరిపేందుకు యింతవరకు దీక్షతో సాధించిన కార్యక్రమాలలోకెల్లా ఇది బృహత్తరమైనదని చెప్పవచ్చును అన్నారు శ్రీమాలి. నిర్బంధోచితవిద్యకు రాష్ట్రాలు శాసనాలు చేయడం, పిదవారయిన తల్లిదండ్రుల విషయంలో పిల్లలకు యూనిఫారాలిచ్చి సహాయంచేయడం, సమర్థులయిన ఉపాధ్యాయులను నియమించి వారి పరిస్థితుల్ని మెరుగు పర్చడం, నిరంతర ప్రచారోద్యమాన్ని సాగించడం తృతీయ ప్రణాళికా కాలములో అవసరమని ఆయన సూచించారు.

—

కాంగ్రెసు నుండి

శ్రీ మాతంగి పెద్దులు తొలగింపు

హైదరాబాద్, నవంబర్ 4

నల్గొండ మండల కాంగ్రెసుకమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ మాతంగి పెద్దులును జిల్లా కాంగ్రెసు కమిటీ నిఘారు ను సరించి పి.సి.సి. అధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డి కాంగ్రెసు సంస్థనుండి తొలగించారు. నల్గొండ రిజర్వుడు స్థానానికి లోకసభకు పోటీచేస్తున్న అధికార అభ్యర్థి శ్రీ వడ్డెపల్లి కాశీరాంతో డమ్మీ అభ్యర్థిత్వాన్ని దాఖలుచేసి శ్రీ పెద్దులు ఉపసంహరించుకోడానికి నిరాకరించారు.

భద్రతాసంఘం విస్తరణ

సమితిలో 30 రాజ్యాల పూనిక

న్యూయార్క్, నవంబరు 4

ఐక్యరాజ్య సమితిలో యిప్పుడు రాజ్యాల సంఖ్య అధికమైనందున భద్రతాసంఘాన్ని, ఆర్థిక, సాంఘిక సంఘాలను విస్తరింప జేయాలని సమితిని కోరుతూ నిన్న 30రాజ్యాలు లాంఛన ప్రాయముగా ప్రతిపాదనకు పూనుకున్నాయి.

ఇందుకు సంబంధించిన తీర్మానాలు రాజకీయ సంఘములో నేడు ప్రతిపాదింపబడుతాయి.

7 వేల మందికి తిరిగి యౌవనం

మాస్కో, నవం 4

అకాల వృద్ధాప్యం ఒక వ్యాధిఅనీ, దానిని నయంచేసి జీవితాన్ని పొడిగింప జేయవచ్చునని, రుమానియా విజ్ఞానశాస్త్ర పరిషత్తు వృద్ధాప్య విజ్ఞాన శాస్త్ర సంస్థ డైరెక్టరు అన్నా అస్లాన్, "లిటరేచర్ ఎండ్ లైఫ్" అన్న పత్రికావిలేఖరితో మాట్లాడుతూ అన్నది. అన్నాఅస్లాన్ సోవియట్ దేశంలో చాలా రోజులు ఉండి ఉపన్యాసాలనిచ్చింది.

ఇప్పటికప్పుడే 7,000 మంది ఇలా తిరిగి యౌవనాన్ని పొందారనికూడా ఆమె తెలియజేసింది. నర్సాన్ వృద్ధాప్యవిజ్ఞాన శాస్త్ర సంస్థ యీ విషయంలో మహత్తరమైన కృషి జరుపుతున్నది. ఇలాంటి చికిత్సను పొందితిరిగి యౌవనవంతులైనవారు ఇప్పుడు రుమానియా, సోవియట్ దేశం, బల్గేరియా, పోలెండు, జర్మనీప్రజాస్వామ్య రిపబ్లిక్, అమెరికా మొదలైన దేశాలలో ఉన్నారనికూడా ఆమె చెప్పింది.

ఫార్మోజా నుండి అమెరికా వైదొలగాల్సిందే

ఉభయదేశాలమధ్య సంబంధాల అభివృద్ధికి చైనా ప్రధాని చౌ ఎన్ లైషరతు

లండన్, నవంబర్ 4

ఫార్మోజా సమస్య పరిష్కారం కానంతకాలం చైనా అమెరికాల మధ్య సంబంధాలు అభివృద్ధి చెందవు అని చైనా ప్రధాని చౌఎన్‌లై నిన్న యిక్కడ అపారమైన ఒక రెలివిజన్ ఇంటర్వ్యూలో అన్నాడు.

ఫార్మోజాను అమెరికా ఆక్రమించుకొని ఉన్నంతకాలం ఉభయదేశాల సంబంధాలూ మారబోవని చౌఎన్‌లై స్పష్టపరిచాడు.

ఇంటర్వ్యూ ప్రశ్నలన్నీ ముందుగానే పంపబడగా వాటికి జవాబులన్నీ చౌఎన్‌లై వ్రాసి చదివాడు.

చైనా ప్రపంచ ప్రధాన రాజ్యంగా తయారవుతున్నందుకు రష్యా భయపడుతున్నదన్న పాశ్చాత్య దేశాల అభిప్రాయానికి హేతువున్నదా అన్న ప్రశ్నకు చౌఎన్‌లై కమ్యూనిస్టు దేశాలు ఒకర్నిచూసి ఒకరు భయపడడం ఉండదన్నాడు. పరస్పరం సహాయం చేసుకుంటూ ప్రజల సాంఘిక ఆర్థిక సాంస్కృతిక స్థాయిని పెంపొందించుకోడమే కమ్యూనిస్టు రాజ్యాల లక్ష్యమనీ వాటిమధ్య సంఘటితత్వం దీటులేనిదనీ పైగా చైనా రష్యాల మధ్య స్నేహం ప్రపంచానికే రక్షణ అనీ చౌఎన్‌లై అన్నాడు.

బ్రిటన్‌తో చైనా తన సంబంధాలు అభివృద్ధి పరుచుకోవాలని భావిస్తున్నదనీ యిందుకు చర్యలు గైకొన్నదనీ చౌఎన్‌లై మరో ప్రశ్నకు జవాబిచ్చాడు. ఇందువల్ల ప్రపంచశాంతి కూడా పరిరక్షింప బడగలదంటూ యిటీవల మాత్రం ఉభయదేశాల సంబంధాలూ చేరుకోవలసినంత అభివృద్ధి పథానికి చేరుకోలేదన్నాడు బ్రిటిష్ ప్రభుత్వం ఒక ప్రక్క కమ్యూనిస్టు చైనా ప్రభుత్వాన్ని గుర్తిస్తూ మరో ప్రక్క చాంగ్‌కైషేక్ ప్రభుత్వాన్ని బలపరుస్తున్న అమెరికాతో చేతులు కలుపడమే ఇందుకు కారణమని చౌఎన్‌లై అన్నాడు.

—

ఘోర హత్య

(స్వ. వి.)

మహబూబునగరం, నవం 4

రెండు వారములక్రితం కొడంగల్ తాలూకాలోని బొమ్రెసుపేట గ్రామంలో తెల్లుపుట్టి నరసయ్య అనువానిని అన్నతమ్ముల కలహంలో చంపినట్లు తెల్లమయినది. కొడంగల్ సబిన్స్‌పెక్టర్ పంచనామా చేసి నిందితులను అరెస్టు చేశారు.

మారుపొందుతున్న జగత్తుకు ఇండియా ఆధ్యాత్మిక నాయకత్వం

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో జర్మనీ మాజీఅధ్యక్షుడు డా॥ థియొడార్ హెస్ ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబర్ 4

వైయక్తికంగానూ, సామూహికంగానూ గణనీయమైన మార్పునకు గురి అవుతున్న యీ నాటి ప్రపంచం మరూపుతో ఒక భద్రతాపూర్వకమైన ఆధ్యాత్మిక స్థాయిని సంతరించి ఇచ్చిన భారత దేశానికి కృతజ్ఞంగా ఉండగలదని జరుగనీ ఫెడరల్ రిపబ్లిక్ మాజీ అధ్యక్షుడు డా॥ థియొడార్ హెస్ యీవేళ ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఇండో-జరన్ సాంస్కృతిక సంబంధాలపై ప్రసంగిస్తూ అన్నాడు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం యీవేళ డా॥ హెస్‌కు సాహిత్యాచార్య గౌరవ పట్టం అందజేసింది.

భాషావిషయకమైన అసాధారణ్యాలెన్ని ఉన్నప్పటికీ భారతీయ భావనా శబలత, భారతీయ సాహిత్యం తమ ప్రత్యేక వైశిష్ట్యాలతో మతదేశీకత్వంతో, కళాస్వరూపాలతో గత రెండు శతాబ్దాలుగా జర్మన్ మేధావుల్ని ఆకర్షించిందంటూ హెస్ మాక్స్ ముల్లర్ స్కోపెన్‌హోవర్‌లను పేర్కొన్నాడు.

భగవద్గీత, కాళిదాసుని శకుంతల స్వయంగా తనపై ప్రభావం చేశాయని డా॥ హెస్ ప్రస్తావించాడు.

భారతదేశ నైతిక సాంస్కృతిక రంగాల్లో సృజనాత్మక శక్తిని ప్రేరేపించి ప్రపంచానికి ధ్రువతారల్లాగ నిలిచిన మహాత్మాగాంధీ, శ్రీ రవీంద్రనాథ టాగూర్‌లకు డా॥ హెస్ జోహార్లు సమర్పించాడు.

తనకు విశ్వవిద్యాలయం తరఫున డాక్టరేట్ పట్టం ప్రసాదించినందుకాయన యూనివర్శిటీ ఛాన్సలర్ అగు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణను అభినందించి కృతజ్ఞతలర్పించాడు.

మహిళల శిక్షణకు జాతీయ సంస్థలు

వివరాల పరిశీలనకు శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షురాలుగా కమిటీ నియామకం

న్యూఢిల్లీ, నవం 4

మహిళా సిబ్బంది కొరతగా ఉన్న రంగాలలో ఉన్నతమైన ఎగ్జిక్యూటివ్ పదవులను నిర్వహించే నిమిత్తం సమర్థులైన మహిళలకు తర్ఫీదు ఇవ్వగలందులకై దేశంలో జాతీయమహిళా విద్యాసంస్థలను నెలకొల్ప దలిచారు.

ఈపథకం వివరాలను రూపొందించడానికిగాను జాతీయ మహిళా విద్యామండలి శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షురాలుగా ఒక కమిటీని ఏర్పాటు చేసింది. తృతీయ ప్రణాళికాకాలంలో ఈపథకం కోసం శాశ్వతాలికంగా ఒక కోటి రూపాయలు కేటాయించారు.

ముందుజాతీయ మహిళావిద్యాసంస్థలుఒకటి, రెండుమాత్రమే నెలకొల్ప దలిచారు. మహిళలలో గర్భితమయి ఉన్న నాయకత్వశక్తిని అభివృద్ధిపరచి తర్ఫీదుచేయడం విషయమై ఈసంస్థలు పరిశోధన సాగిస్తాయి.

ఈవేళ ఇక్కడ రాష్ట్ర మంత్రుల సమావేశంలో సమర్పించిన జాతీయ మహిళా విద్యామండల తొలి నివేదికలో ఈపథకంవివరాలు పొందుపరచబడినాయి.

వృత్తులలో శిక్షణ

బాలికలు, మహిళలకు వృత్తులకు శిక్షణ యిచ్చే నిమిత్తం తృతీయ ప్రణాళికా కాలంలో ప్రయత్నాలు ప్రారంభం కాగలవని నివేదికలో పేర్కొనబడింది. అవసరమైన విద్యార్హతలుకల్గిన బాలికలుమహిళల కోసం, ప్రతి రాష్ట్రంలోను రెండేసి శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తారు. ప్రతి కేంద్రములోను 9 వృత్తులలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబడుతాయి. వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ విద్యామంత్రిత్వశాఖ, ప్లానింగుకమిషన్‌తో చర్చల అనంతరము సుమారు 5 కోట్లఖర్చుతో ప్రతి రాష్ట్రంలోను, కేంద్రపాలిత ప్రాంతంలోను బాలికలు, మహిళల కోసము జూనియర్ టెక్నికల్ పాఠశాలలు పాలిటెక్నిక్‌లు ఏర్పాటు చేయడానికి ఒక పథకం ఖరారుచేయబడినట్లు నివేదికలో పేర్కొనబడింది. తృతీయ ప్రణాళికలో చేర్చే నిమిత్తం ఈ పథకాన్ని రాష్ట్రప్రభుత్వాలకు అందజేశారు.

ఇంతవరకు బీహార్, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అస్సాం, జమ్ము-కాశ్మీర్, పంజాబ్, ఢిల్లీ, పుదుచ్చేరిలో రాష్ట్ర మహిళా విద్యామండలులు ఏర్పాటు చేయబడినట్లు జాతీయ మహిళావిద్యా మండలి తొలి నివేదిక వెల్లడించింది.

—

అస్సాంకు తాత్కాలిక గవర్నర్‌గా విష్ణుసహాయ్

న్యూఢిల్లీ, నవంబరు 4

ఆరోగ్య కారణాలవల్ల అస్సాం గవర్నరు జనరలు ఎస్. ఎమ్. శ్రీనగేశ్‌కు రెండు నెలలపాటు సెలవు మంజూరు చేసినందున, ఆయన తిరిగి పదవిలో చేరేరవకూ అస్సాం గవర్నరుగా పనిచేయడానికి శ్రీ విష్ణు సహాయ్‌ని రాష్ట్రపతి నియమించినట్లు రాష్ట్రపతి భవనంనుండి ఈవేళ ఒక పత్రికా ప్రకటన వెలువడింది.

హైదరాబాద్ నగర ప్రతిపత్తి

ప్రథమశ్రేణికిమార్చాలని ముఖ్యమంత్రి అభ్యర్థన

హైద్రాబాద్, నవం 4

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఉద్యోగుల చతుర్థ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ కేంద్ర ప్రభుత్వోద్యోగులు, యితర అఖిలభారత సంస్థల ఉద్యోగులకు కరువుభత్యం, తదితర సౌకర్యాల్ని మంజూరుచేసే నిమిత్తం హైద్రాబాద్ నగరాన్ని ప్రథమశ్రేణి నగరముగా ప్రకటించాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి గట్టిగా సిఫార్సు చేస్తుందని అన్నారు. ఈ పని త్వరగా జరిగేటట్లు చూడటం తన కర్తవ్యమని ఆయన అన్నారు.

డా॥ రాజబహదూర్ గౌడు, ఎం. పి. అధ్యక్షత వహించారు. రాష్ట్ర మంతటనుండి సుమారు నూరుమంది ప్రతినిధులు హాజరయినారు.

ఉభయనగరాల విలీనీకరణవలన ఇది ప్రథమశ్రేణి నగరం కావలసి ఉందన్నారు.

మేనేజిమెంట్లు ఉద్యోగులకు గృహవసతి సౌకర్యాల్ని కల్పించే ప్రశ్నను భారతప్రభుత్వం తీవ్రంగాపరిశీలిస్తున్నదని ఆయనన్నారు.

డా॥ గౌడ్ తన అధ్యక్షోపన్యాసంలో బ్యాంకింగ్ పరిశ్రమలోని వేతనాల సమస్య సరసవేతనాల కమిటీ నివేదికపై ఆధారపడిఉంటుందన్నారు సహకార బ్యాంకులకు త్రైపాక్షిక వేతన సంఘాన్ని నియమించాలన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. జగపతిరావు స్వాగతం చెప్పారు. మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ కూడా మాట్లాడారు. నవంబర్ ఏడు వరకూ సమావేశాలు జరుగుతాయి.

బొగ్గునుండి గ్యాస్ ఉత్పత్తికి పథకం

రు. 4 కోట్ల ఖర్చుతో అమలుజరిపితే నగరంలో వంటచెరకు సమస్య పరిష్కరించబడుతుంది

డా॥ జహీర్ హుసేన్ వివరణ

(మా స్టాఫ్ విలేఖరి)

హైద్రాబాద్, నవంబరు 4

హైద్రాబాదులోనిప్రాంతీయ పరిశోధనాలయ డైరక్టర్ డా॥ హుసేన్ జహీర్ రేపు జరిగే లేబరేటరీ స్థాపనోత్సవ సందర్భముగా నేటి సాయంత్రంపత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ నాలుగు కోట్లరూపాయలఖర్చుతో బొగ్గునుండి గ్యాస్‌ను ఉత్పత్తి చేసేపథకాన్ని లేబరేటరీ రూపొందించినదన్నారు. ఈ పథకం అమలు జరిగితే హైద్రాబాద్, సికింద్రాబాద్ ప్రజల గృహ అవసరాలకు వంటచెరకుగా గ్యాస్ సరఫరా చేయబడుతుందన్నారు. దానివలన వంటచెరకు సమస్య తీరుతుంది

తుపాకులలో ఉపయోగించే

ప్రత్యేక రకం కాగితం

రక్షణశాఖ కొరకు తుపాకులలో వినియోగించే ప్రత్యేక రకం కాగితాన్ని తయారుచేసే పద్ధతిని లేబరేటరీ రూపొందించినదని ఆయనన్నారు. డెహ్రాడూన్‌లోని అటవీ పరిశోధనా సంస్థతో కలసి యీ ప్రత్యేక కాగితం ఉత్పత్తికి ఉద్యమించబడిందన్నారు.

చౌకగా కోక్

చౌకగా కోల్ టైట్, కోక్ ఉత్పత్తి కూడ మార్గాలు కనుగొనబడుతున్నవనీ అప్పుడు వంటచెరకు సమస్య చాలవరకూ తీరడమేగాక కర్రెలకు, బొగ్గుకు అడవుల్ని నరికే అవసరం తగ్గుతుందనీ ఆయనన్నారు.

ప్రత్తిగింజలనుండి నూనెతీసే కొత్త పద్ధతిని కూడ లేబొరేటరీ రూపొందించినదని ఆయన అన్నారు

సాంకేతిక అర్హతలుగల వ్యక్తుల్ని పొందటమనేదే పరిశోధనాలయము ఎదుర్కొంటున్న సమస్య అని అయన అన్నారు. తమకివ్వబడిన డబ్బే పూర్తిగా వినియోగపడడం లేదని ఆయన వివరించారు.

అంతకుముందు విలేఖరులకు రిసెర్చి ఆఫీసర్‌లు పరిశోధనాలయములోని వివిధ భాగాలను చూపారు.

—

గుంటూరులో హోటళ్లు, పాన్‌షాపుల హర్తాళ్

గుంటూరు, నవం 4

అమ్మకం పన్ను సేకరణ పద్ధతికి నిరసనగా 100 కాఫీహోటళ్ళు, సరసధరలకు వస్త్రములు లభించనందుకు 400 పాన్ షాపులు గుంటూరులో నేడు మూసివేయబడినవి. సాయంత్రము బహిరంగసభ జరిగింది.

న్యాయమూర్తుల పనిని సమీక్షించాలనే నిర్ణయం

అసాధారణమైనదనీ, అవివేకమైనదనీ భారత ప్రధాన న్యాయమూర్తి సిన్హా విమర్శ

హైద్రాబాద్, నవం 4

ప్రధాన న్యాయమూర్తులు న్యాయమూర్తుల పనిని అప్పుడప్పుడు సమీక్షించాలని ఇటీవల న్యాయమంత్రులు గయికొన్నారని చెప్పబడే నిర్ణయాన్ని తెలివితక్కువ, అసాధారణమైనదీ అని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా పేర్కొన్నారు. అలాంటి వ్యతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తానన్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఈ సాయంత్రం తన గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో వ్యక్తంగిస్తూ న్యాయమూర్తుల తీర్పుల్ని పునః పరిశీలించవలసిన అవసరం లేదన్నారు. న్యాయమూర్తులు చాల బాధ్యతగలవారు. వారి బాధ్యతలు వారికితెలుసు. వారిపనిని సమీక్షించాలనే తెలివితక్కువనిర్ణయాన్ని న్యాయశాఖామంత్రులవంటి బాధ్యతగలవారు చేస్తారని తాను నమ్మలేక పోతున్నానన్నారు. పత్రికలో వచ్చినవార్త నిజమయితే న్యాయతీవనానికి మరో ప్రతిబంధకం తయారయినట్లు కాగలదు.

న్యాయమూర్తి కాగానే ప్రజలతో కలవక విడిగా ఉండాలని చెబుతారు. అలాంటి వారిపై షరతులుపెట్టడము అవివేకం. న్యాయమూర్తులలో అసమర్థులుంటే న్యాయవాదులే వారిని ఖండించవచ్చు.

న్యాయవాదవృత్తికి లోగడఉన్నంత గౌరవప్రతిపత్తి ఇప్పుడు లేదనీ, దానిని పునరుద్ధరించాలనీ ఆయన అన్నారు.

అంతకు ముందు న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ వి.కె. వైద్యా ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం చెబుతూ మొత్తందేశానికి ఏకీకృతమయిన బార్ ఉండాలనీ, కోర్టులలో కేసులు పేరుకొనిపోరాదనీ అన్నారు.

ఆంధ్ర, హైద్రాబాద్ సహకార బ్యాంక్‌ల విలీనీకరణ

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

హైద్రాబాద్, నవం 4

ఆంధ్ర సహకార సెంట్రల్ బ్యాంకును, హైద్రాబాద్ ఎపెక్స్ సహకార బ్యాంక్‌ను సమీకరించే బిల్లును వచ్చే శాసనసభా సమావేశంలో ప్రవేశపెట్టాలని రాష్ట్రమంత్రివర్గం నేడు నిర్ణయించింది.

మద్రాసునుండి మార్చివేయబడిన చిత్తూరుజిల్లా సత్యవేడు తాలూకాను అభివృద్ధికి రు. 10 లక్షల్ని కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించినది.

కాంగ్రెసు నాయకుడు స్వర్గీయ దుగ్గిరాల గోపాల కృష్ణయ్య విగ్రహాన్ని నెలకొల్పుతున్న పీరాలమునిసిపాలిటీకు రు. 10 వేలు విరాళమివ్వాలని కూడ నిర్ణయించబడింది. మున్సిపాలిటీ రు. 20 వేలను సేకరించినది.

పరిపాలనా సంస్కరణల సంఘం, ఆదివాసీ నిరోధకశాఖ ప్రత్యేకోద్యోగుల నివేదిక పరిశీలన వచ్చే సమావేశానికి వాయిదా పడింది.

నగరంలో ప్రయివేటు పారిశ్రామిక ఎస్టేటు

హైద్రాబాద్‌లో ప్రభుత్వ సహాయంతో ప్రయివేటు పారిశ్రామిక ఎస్టేట్‌ను నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది. ఈ పథకం ప్రకారం ప్రభుత్వం ఎస్టేటుకు స్థలాన్నే యిస్తుంది. పారిశ్రామిక వేత్తలు తమకు నచ్చిన నమూనాలలో భవనాల్ని నిర్మించుకోవాలి. అయితే ప్రభుత్వం పారిశ్రామిక ఎస్టేటులలో వలె అన్ని సౌకర్యాల్ని కలిగిస్తుంది.

ఈ ప్రయివేటు ఎస్టేటుల వివరాల పరిశీలనకు నవంబర్ 8వ తేదీ మధ్యాహ్నము 2 గంటలకు వాణిజ్య పరిశ్రమలశాఖ అసిస్టెంటుడైరక్టరు కార్యాలయములో హైద్రాబాద్ పారిశ్రామిక వేత్తల సమావేశం జరుగుతుంది.

—

అలవెన్సుల్ని నిర్మాణ పనుల కివ్వాలట

కార్పొరేటర్లకు విజ్ఞప్తి

హైద్రాబాద్, నవంబర్ 4

మేయర్, డిప్యూటీ మేయర్‌తో సహా మునిసిపల్ కార్పొరేటర్లంతా తమ సిటింగ్ ఫీజు, యితర అలవెన్సులను నిర్మాణపనులకు విరాళంగా యివ్వాలని మజ్లిస్ పార్టీకి చెందిన హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేటర్ శ్రీ పిరాజుద్దీన్ పేర్కొన్నాడు.

ఆ డబ్బుతో ప్రజలకు ఇళ్ల నిర్మాణమో, లఘు పరిశ్రమల స్థాపనో జరుపవచ్చునని. ఆ అంశాన్ని కార్పొరేషన్ వచ్చే సమావేశం ఎజండాలో చేర్చాలనీ ఆయన మునిసిపల్ కార్యదర్శికి వ్రాశాడు.

జనసంఘ అధ్యక్షపదవికి జరిగే పోటీ

ఆంధ్ర ఎం. ఎల్. సి.

శ్రీ అవసరాల నామినేషన్

న్యూఢిల్లీ, నవంబరు 4

అఖిలభారత జనసంఘ అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలో శ్రీ పీతాంబరదాస్, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రభృతులతోబాటు ఆంధ్రప్రదేశ్ ఎం. ఎల్. సి. శ్రీ అవసరాల రామారావు నామినేషన్ దాఖలుచేశారు. మొత్తం ఐదుగురు నామినేషన్లు పంపారు.

దేశ పునర్నిర్మాణమే కాంగ్రెసు లక్ష్యం

కేవలం ప్రభుత్వాన్ని నడపడమే కాదని మురార్జీ: కాంగ్రెసులోని అంతర్గత కలహాలపై హెచ్చరిక

పూనా, నవం 4

కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల రెండు రోజుల శిబిరంలో మాట్లాడుతూ కాంగ్రెసు లక్ష్యం కేవలం ప్రభుత్వాన్ని నడపడమే కాదనీ, దేశాన్ని పునర్నిర్మించడమనీ అన్నారు.

అంతర్గత కలహాలలో చిక్కుకోవలదని కాంగ్రెసు వారిని హెచ్చరిస్తూ కాంగ్రెసుకు బయటివారివలన హానిరాదనీ, అంతర్గత కలహాలవలననే పార్టీ బలహీనపడుతుందనీ ఆయన అన్నారు.

కాంగ్రెసు వాదులు ఐక్యంగా సమైక్యతతో పనిచేస్తే ప్రజలు, దేశం బలపడి ప్రభుత్వం పటిష్టమౌతుందని ఆయనన్నారు.

విమర్శనేహపూర్వకంగా ఉండాలనీ, లోపాలేమైనా ఉంటే తొలగించాలనీ ఆయనన్నారు. కొందరు కాంగ్రెసువ్యతిరేకులవారితోకూడా చేతులుకలిపి కాంగ్రెసువారిపై దెబ్బ తీస్తున్నారనీ యీ వైఖరి అంతరించాలనీ ఆయనన్నారు.

రు. వీ - లకు రేడియో

ఈ రేడియో విద్యుత్ మరియు బ్యాటరీ లేకుండా శ్రావ్యమైన సంగీతము నిచ్చును. మా నూతన స్కీము ప్రచారమునకై యిది ప్రవేశపెట్టబడుచున్నది. పూర్తి తృప్తి నొసంగును. లేనియెడల డబ్బు వాపసు. నిరాశ చెందక వెంటనే ఆర్డర్లు పంపండి.

American Radio House,
Goal Bagh/ (R- 10) Amritsar

ఆంధ్రప్రదేశ్, మైసూర్లలో 2 లక్షల ఎకరాలకు సేద్యపు నీటి సౌకర్యాలు

అంతరరాష్ట్రీయ సహకారానికి తుంగభద్ర ప్రాజెక్టు ప్రత్యక్ష నిదర్శనం

న్యూఢిల్లీ, నవంబరు 4

ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలు ఉమ్మడిగా నిర్మించిన తుంగభద్రా ప్రాజెక్టుక్రింద 1959-60 లో సుమారు రెండు లక్షల ఎకరాలభూమికి సేద్యపు నీటి సౌకర్యం లభించింది. దీనికితోడు అదేకాలంలో తుంగభద్రా విద్యుత్ వ్యవస్థ 16 కోట్ల 9 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసింది. ఈవిద్యుత్తు ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలకునప్లయిచేయబడింది. దక్షిణరాష్ట్రాలకంతకూ ఏర్పాటుచేయబడే విద్యుత్ ప్రసార వ్యవస్థలో ఈవిద్యుత్ వ్యవస్థ కూడా యికముందు ఒక భాగమవుతుంది.

తుంగభద్రా ప్రాజెక్టులో ఒక రాతి ఆనకట్ట, ఒక జలాశయం, మూడుపెద్ద కాలువలూ, 8 విద్యుత్కేంద్రాలూ చేరివున్నాయి. ఆనకట్టపొడవు 5712 అడుగులు. జలాశయంలో 13,800 కోట్ల ఘనపుటడుగుల నీటిని నిలవ చేయవచ్చును.

ఒక ఎగువకాలువ, ఒకదిగువకాలువ ఒక ఎడమవైపుకాలువ మైసూరు రాష్ట్రంలో బళ్ళారి, ఆంధ్రప్రదేశ్ లో అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలగుండా ప్రవహిస్తున్నాయి. ఈఆనకట్టకు ఎడమవైపున, కుడివైపున గల విద్యుత్కేంద్రాలలో విద్యుత్తును ఉత్పత్తిచేసే 8 యూనిట్లున్నాయి. వాటి మొత్తం ఉత్పత్తిశక్తి 72,000 కిలోవాట్లు. వీటికి తోడు హంపి వద్ద నాలుగు యూనిట్లతో ఒక విద్యుత్కేంద్రం వుంది. వాటి మొత్తము ఉత్పాదనశక్తి 36 వేల కిలోవాట్లు. వీటిలో రెండు యూనిట్లు అప్పుడే ప్రారంభించాయి.

తుంగభద్రా కంట్రోలు బోర్డు పర్యవేక్షణక్రింద యీ ప్రాజెక్టు నిర్మాణం సాగుతోంది. ఆబోర్డులో ఆంధ్రప్రదేశ్ మైసూరు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొనుచున్నారు. గత అయిదు సంవత్సరాలలోనూ యీ రెండు రాష్ట్రాలూ పరస్పరము సహకరించుకుంటూ వివాదగ్రస్తమైన విషయాలపై సామరస్యభావముతో రాజీకుదుర్చుకుంటున్నాయి.

ఈ 2 రాష్ట్రాలూకలిసి ఈమధ్యనే ఉమ్మడిగా తుంగభద్రా స్టీల్ ప్రొడక్ట్సు లిమిటెడ్ అనే ఒక సంస్థను నెలకొల్పాయి.

తుంగభద్ర ప్రాజెక్టునుంచి 65 వ మైలురాయివరకూ కుడివైపుకాలువ, ఎడమవైపు కాలువల నిర్మాణము పూర్తి అయింది. 1958 అక్టోబరులో ప్రారంభోత్సవం జరిగిన ఎగువకాలువ పథకం 1963-64 నాటికి పూర్తి కాగలదు. వినోదయాత్రిక కేంద్రమైన యీ ప్రాజెక్టు ప్రాంతములో వివిధ నిర్మాణాలకయ్యే ఖర్చులో ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలూ తమ వాటా ఖర్చును భరిస్తున్నాయి.

భారతదేశం మరెన్నటికంటె బలముగా ఉంది

గవర్నర్ బుర్గుల వివరణ

హైద్రాబాద్, నవంబరు 2

ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ బుర్గుల రామకృష్ణారావు నిన్న రాత్రి జాతీయ సాంస్కృతిక సమితివారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమము సందర్భములో ప్రసంగిస్తూ హైదరాబాదు ప్రజలు సాంఘిక, సాంస్కృతిక సమైక్యతకు పరిపాలించబడ్డారు భాషా రాష్ట్రాల నిర్మాణానంతరము దేశము చాలా మరెన్నటికంటె బలముగా ఉందన్నారు.

మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ స్వాగతము చెప్పారు. శ్రీమతి బి. లలిత ఆలంపంపన సమర్పణము గావించారు.

ఈ సందర్భముగా నేను జరిగిన గోష్ఠిలో వి. జగన్నాథరావు, గోపాలరావు ఎక్బోటే, ఆర్. రామారెడ్డి, అన్వాటీ ప్రభృతులు పంచాయతీ రాజ్యముపై ప్రసంగించారు.

కార్పొరేషన్ కార్తీక మాస విశేష రా 6-59 కృష్ణపక్ష 11-36 తె వ 4-51 నుంచి విశాఖ కార్తె (శాలివాహన శకము: 14-8-1882) 1960 నవంబరు 5 శనివారము

"ఏగు వెడలక నిలిచి పడున్ నగములు వేతగ చయంబు నమ్రంబై వెల్లగు మా వేగము గడపి యె సంగుం బూర్వ స్థితిన బ్రతుకు సమరూరంగన్."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 5 శనివారము

స్వర్గీయ సర్దార్ పటేలు

కీర్తిశేషులైన సర్దారు వల్లభాయి పటేలుగారి జన్మదినోత్సవము దేశమంతటను యీవారములో జరిగినది. హైదరాబాదు నగరములో యీ ఉత్సవము అత్యంత వైభవోపేతముగా జరుగుట మిక్కిలి ముదావహమైన విషయము. హైదరాబాదు రాష్ట్రీయులైన ప్రజలకు సర్దారు వల్లభాయి పటేలు నామము చిరస్మరణీయమైనది. ఆంధ్రప్రదేశ్ యేర్పాటు జరుగక ముందరి అవిభక్త హైద్రాబాదు రాష్ట్ర ప్రజలు సర్దారు పటేలుకు అత్యంతముగా ఋణపడియున్నారు. పోలీసు చర్యకు పూర్వము హైదరాబాదు రాష్ట్రము లో వ్యాపించియుండిన దారుణ పరిస్థితులు తలచుకొనినంతనే యీనాడును ఒడలు జలదరించుచున్నది; అత్యంత భయంకరమైన పీడకలయది. రజాకారు రాక్షస కృత్యాల ఫలితముగా జరిగిన ధన, మాన, ప్రాణ భంగాలు అందరికిని తెలిసియేయున్నవి. అటువంటి దుష్ట పరిపాలననుండి హైదరాబాదు రాష్ట్రీయులకు విమోచనము కలిగించిన మహానుభావుడుగా సర్దారు పటేలును తెలంగాణ, మరాఠ్వాడా, కన్నడ ప్రాంతాల ప్రజలు శాశ్వతముగా జ్ఞప్తి యందుంచుకొనగలరు. కావుననే హైదరాబాదు నగరములో జరిగిన సర్దారు పటేలు జన్మదినోత్సవ సభకు ప్రత్యేక ప్రాధాన్యము కలదు. ఈ సమావేశము యొక్క వివరాలు పత్రికలలో ప్రకటితమైనవి.

సర్దారు పటేలు గుణగణాలను వర్ణించవలసిన ఆవశ్యకత యెంతమాత్రమును లేదు. ఎందుకనగా సర్దారు పటేలు వ్యక్తిత్వముయొక్క విశిష్టత సమస్త భారతీయులకు సుపరిచితమైయున్నది; ఆయన సాధించిన విజయాలు చరిత్ర ప్రసిద్ధమైనవి. ఆయన నామము భారతదేశ చరిత్రలో శాశ్వతముగా సువర్ణాక్షరములతో లిఖింపబడగలదని చెప్పుటలో యెటువంటి సందేహము లేదు. సర్దారు పటేలు నవభారత నిర్మాతలలో అగ్రగణ్యులు. ఈ శతాబ్దమున నిమిత్తమాత్రులుగా అవతరించిన భారతీయ మహాపురుషులలో సర్దారు పటేలు ప్రముఖులని చెప్పినచో యెంతమాత్రము నుడి అతిశయోక్తి కాజాలదు.

ఎటువంటి ఆపదలయందైనను మొతమాత్రము చలించని ధైర్యసాహసాలు సర్దారు పటేలుకు ఉగ్గుపాలతో సంక్రమించినవి. ఎంతటి కష్టసాధ్యమైన కార్యమునైనను సాధించగల కార్యదక్షత వల్లభాయి పటేలుకు వెన్నతో బెట్టిన విద్య. నియమ పాలనము, క్రమశిక్షణ పాటింపు, సంస్థలను నిర్వహించుటలో అద్వితీయ దీక్షా, దక్షతలు సర్దారు పటేలు వ్యక్తిత్వమునకు పర్యాయ పదములు. ఈ సద్గుణ సంపదకు ఆయన జీవితములోని ప్రతి సంఘటనగూడ ఒక ఉదాహరణమేయని చెప్పవచ్చును. ఆయన న్యాయవాదిగానుండిన కాలమున ఒకరోజు కోర్టులో యేదో వ్యాజ్యమునుగూర్చి వాదించుచుండిన సందర్భమున ఆయన భార్య మరణవార్తను తెలుపు సందేశము టెలిగ్రాంద్వారా ఆయనకు అందియుండెను. ఆ టెలిగ్రామును చదువుకొని తత్క్షణమే దానిని మడిచి జేబులో పెట్టుకొని, ఆ వృత్తాంతముయొక్క ప్రభావము ముఖముపైన ఆవంతయును గోచరింపజేయక తరువాత రెండు గంటలు తన వాదమును కొనసాగించి, కోర్టు కూర్చుండు సమయము గడచిన తరువాత టెలిగ్రాం సంగతి బయటపెట్టి స్వగ్రామము వెళ్ళిన సంఘటన ఆయన వ్యక్తిత్వమును నిరూపించు తార్కాణములలో నొకటి. సర్దారు పటేలుకు ఉక్కుమనిషియని ప్రఖ్యాతి కలుగుటకు యీ విధమైన సుగుణ సంపదయే కారణమని చెప్పవచ్చును. కాంగ్రెస్ రథమును నడుపుటలో అరితేరిన యోధుడుగా ఆయనను భారత ప్రజలు సదా సంస్మరించగలరు. ఆయన నిర్వహించిన బార్డోలీ సత్యాగ్రహమువంటి సమరములు యెన్నియో కలవు. ఆ సమరముల చరిత్రలన్నియును ఉదాత్తమైన వీరగాథలు. కాంగ్రెస్‌లో క్రమశిక్షణ సడలిపోవుచున్న యీ కాలమున సర్దారు పటేలు లేని లోపము అడుగడుగునకు కనుపించుచున్నది. అఖిలభారత కాంగ్రెస్‌ను సువ్యవస్థితము గావించి, అత్యంత సమర్థతతో నడిపిన యోధాగ్రేసరుడు సర్దారు పటేలు. కావుననే మహాత్మా గాంధీజి తన ఉద్యమాలను నడుపుటలో యెల్లప్పుడును సర్దారు పటేలుమీద ఆధారపడిన సత్యము సుప్రసిద్ధమైనది. కాంగ్రెస్ సంస్థను నడుపుటలో సర్దారు పటేలు గడించిన అనుభవము తరువాత భారతదేశ పరిపాలన నిర్వహించుటలో ఆయనకు చక్కగా ఉపయోగించినది.

ఇంగ్లీషువారు మన దేశమునుండి వెళ్ళిపోయిన తరువాత ఛిన్నాభిన్నమైన పరిపాలనా వ్యవస్థను చక్కగా దిద్ది, తీర్చి సమర్థవంతముగా రూపొందించిన పరిపాలనా దక్షుడు సర్దారు పటేలు. దేశ సమైక్యతను చిందరవందర చేయగల ప్రమాదమును తప్పించి, ఆరు నూర్ల పైచిలుకు సంస్థానాలను భారత యూనియనులో విలీనము గావింపజేసిన రాజనీతికోవిదుడు సర్దారు పటేలు. ఒక్క మాటలో చెప్పవలెననినచో గాంధీజి, జవహర్లాల్ లతోపాటు నవభారత నిర్మాతగా సర్దారు పటేలును ఆచంద్రతారార్కము భారతదేశ చరిత్రలో సంస్మరించుట జరుగగలదని ఘంటాపథముగా చెప్పవచ్చును. హాయిదరాబాదు నగరములో సర్దారు పటేలుకు సముచితమైన స్మారకచిహ్నము యేర్పాటు చేయవలసిన బాధ్యత, కర్తవ్యము హాయిదరాబాదు ప్రజలమీద కలదు. శాసనసభా భవనము ముందు సర్దారు పటేలు విగ్రహమును నెలకొల్పుటకు హాయిదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ తీర్మానము గావించుట ప్రశంసనీయము. ఈ తీర్మానము శీఘ్రముగా ఆచరణ స్వరూపము దాల్చగలదని ఆశించుచున్నాము.

వివాదానికి భాష కారణం కారాదు

డా॥ వంశీధర విద్యాలంకార్ షష్టిపూర్త్యుత్సవ సభలో డా॥ బూర్గుల ప్రసంగం

హైద్రాబాద్, నవం 4

భాష ఆధారంగా ఎన్నడూ వివాదం ఏర్పడనీయరాదని నిన్న నిజాం కాలేజి సాలార్జంగ్ హాలులో జరిగిన డా॥ వంశీధర విద్యాలంకార్ షష్టిపూర్త్యుత్సవానికి అధ్యక్షత వహిస్తూ యు.పి. గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణరావు అన్నారు.

ఇండియాలో అనేక భాషలున్నాయి. అందువల్ల ప్రజల్లో ఐక్యత తెడిపోయిందని తాను భావించడం లేదని ఆ భాషలన్నీ భారత మాతృగళానికు వలంకరించిన వివిధ రంగుల పుష్పాలై మాలను అందగింప జేస్తున్నాయనే భావిస్తానని డా॥ బూర్గుల అన్నారు.

భిన్నభాషల మధ్య కేవలం సౌహార్దాన్నే పాదించాలిగాని ద్వేషాన్ని ప్రజ్వరింప జేసే చర్యలు కూడదని ఆయన హెచ్చరించారు.

హిందీ భాషను గురించి ప్రస్తావించి డా॥ రామకృష్ణరావు క్రమంగా హిందీ దేశవ్యాప్తంగా ఆదరం పొందుతున్నదనీ ఒక్క తమిళవాడులో తప్ప హిందీకి ఎక్కడా ప్రాతికూల్యాలేదనీ అన్నారు.

డా॥ వంశీధర విద్యాలంకార్‌కు దాదాపు 50 సంస్థలవారు అభినందన సూచకంగా పుష్పమాలలు సమర్పించారు.

షష్టిపూర్త్యుత్సవ కమిటి అధ్యక్షుడు, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి అగు శ్రీ ఎల్. ఎన్. గుప్తా డా॥ వంశీధర విద్యాలంకార్ భాషా సేవను ఉగడించారు. ఉస్మానియా యూనివర్సిటీలో హిందీ శాఖ అభివృద్ధిని సాధించిన వ్యక్తి డా॥ వంశీధర విద్యాలంకార్. ప్రస్తుత హిందీ శాఖాధ్యక్షుడు డా॥ రాంనిరంజన పాండే ఆయనకు సన్మానపత్రం సమర్పించారు. ఇప్పుడు డా॥ వంశీధర విద్యాలంకార్ వావకరాం భగవాన్‌దాస్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉంటున్నారు.

ఆయనను అభినందిస్తూ మొహియుద్దీన్ ఖాదిరీకోర్, గోపాలరావు ఎక్బోటే, కిషన్ కిరణ్, విద్యాసాగర్ (నిజాం కాలేజి), సి. వి. రామకృష్ణారావు (వానక్ రాం కాలేజి) ప్రసంగించారు. శ్రీ కమల్ ప్రసాద్ కమల్ పద్యాలు చదివారు.

భాషా పండితుల వేతనాలు

విద్యాశాఖ డైరెక్టరుకు విద్యా పరిషత్తు నివేదిక

విజయవాడ, అక్టోబరు 31

స్థానిక పి. డబ్ల్యు. డి. రహదారి బంగాలాలో విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డాక్టరు ఎన్. రామలాల్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్తుతరఫున ఒక రాయబార వర్గం వెళ్ళి కలుసుకొని ఆయనకు ఒక నివేదిక సమర్పించారు.

ఈ మెమోరాండలో హిందీ తెలుగు-సంస్కృత 2 వ గ్రేడు పండితులకు రు. 75-150 స్కేలును, 60-120 స్కేలులోనున్న తెలుగు సంస్కృత పండితులకు, రు. 60-110 స్కేలులో మన్న హిందీ పండితులకు 1 వ గ్రేడు స్కేలు రు. 90-200 కు నిర్ణయించాలని అభ్యర్థించారు. ప్రయివేటు మేనేజిమెంట్లలోని ఫౌకల్టీల వారందరు వెంటనే క్రొత్తస్కేళ్లను అమలుజరపడానికి తగిన ఉత్తర్వులు జారీచేయవలసిందిగాకూడా కోరారు.

డైరెక్టర్ శ్రీ రామలాల్ విజ్ఞప్తి పత్రానికి సమాధానముగా ప్రయివేటు మేనేజిమెంట్ల వారందరు తప్పక కొత్తస్కేళ్ళను ఇవ్వగలరని, భాషా పండితుల వేతనాల విషయం ఆలోచనలో వున్నదని చెబుతూ ఈ విషయాన్ని తాను సావధానముగా పరిశీలించగలనని హామీ ఇచ్చారు.

చిట్టగాంగ్ జిల్లాలో తుఫాన్‌కు 4వేల మంది మృతి

ఢాకా, నవంబరు 4

చిట్టగాంగ్ జిల్లాలో 90 మైళ్ల పొడవునగల కోస్తాతీరంలో సోమవారంనాడు తీవ్రవేగంతో సంభవించినతుఫానుకు దాదాపు 4వేలమంది చనిపోయారని తెలుస్తున్నది.

సివిల్ డివిజనల్ ఆఫీసర్లు, యూనియన్ కౌన్సిళ్ళు, ప్రయివేటు వ్యక్తులు తెలిపిన సమాచారాన్నిబట్టి యీ మృతులసంఖ్య తేల్చబడింది.

కొందరు జెస్తవారుకూడా సముద్రములో కొట్టుకుపోయారు. వీరి సంఖ్య ఎంతో తెలియరాలేదు.

పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ల శిక్షణ

మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రారంభోత్సవం

హైద్రాబాద్, నవం 3

పౌర సంబంధాల వ్యవహారాల్లో ప్రచారం ఒక భాగమే అయినప్పటికీ అదే ముఖ్యాంశమైనట్లు భావించబడుతుండడం దురదృష్టమని రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి యీవేళ జిల్లా పబ్లిక్ రిలేషన్స్ అధికారులకు 10 దినాల శిక్షణ కోర్సును రాష్ట్ర సమాచారశాఖ కార్యాలయములో ప్రారంభిస్తూ అన్నారు.

వ్యాపార సంస్థల్లోను ప్రభుత్వ కార్యక్రమాల్లోను కూడా పౌరసంబంధాలకొక ప్రాధాన్య స్థాయి ఏర్పడిందనీ 1958లో ఏర్పాటైన కమిటి నివేదిక ప్రకారం పౌరసంబంధాల అధికారి కార్యాలయాన్ని పునర్నిర్మించడం జరుగుతున్నదనీ శ్రీ రంగారెడ్డి అన్నారు. పత్రికావ్యవహారాల విభాగాన్నికూడా పెంచి పటిష్ఠం చేయదలుస్తున్నామని రిఫరెన్స్ సౌకర్యాలు కల్పించడం జర్నలిస్టులను ప్రధాన స్థలాలకు కొంపోయి వర్ణించే ఏర్పాట్లు చేయడం, జిల్లా స్థాయిలో కూడా విలేఖరుల గుర్తింపు పత్రాలు ఇవ్వడం మున్నగునవి కూడా ఆలోచనలో ఉన్నట్లు మంత్రి వివరించారు.

జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను గెజిటెడ్ స్థాయికి పెంపొందించాలని ఆలోచిస్తున్నట్లు చెబుతూ ఆయన బ్లాక్ స్థాయిలో పబ్లిక్ రిలేషన్స్ అసిస్టెంట్లు ఎలాగూ పని చేస్తున్నారనీ గ్రామస్థాయికికూడా యీపౌరసంబంధాల కార్యక్రమాల్ని విస్తరించే యోచన ఉన్నట్లు తెలిపారు.

రాష్ట్ర సమాచార శాఖల్లో పని చేస్తూన్నవారి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం కేంద్ర సమాచార సర్వీసులో జూనియర్ కేడర్ పదవుల్ని 25శాతం కేటాయించినట్లు ఆయన చెప్పారు.

సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్రబూధర్ కూడా ప్రసంగించారు.

టిటాఘర్ ఆంధ్రసంఘం

టిటాఘర్, అక్టోబర్ 31

స్థానిక గ్రీవార్సు తెలుగుగ్రంథాలయావరణలో టిటాఘరాంధ్ర సంఘ వర్షసభ్య సమావేశం డాక్టర్ గిరిజా మోహనభట్టర్ అధ్యక్షతను ఇటీవల జరిగింది.

పార్థివానంతరం మాజీకార్యదర్శి శ్రీ మానెం లింగరాజు గత మూడేళ్ళలో స్థానిక బాల బాలికల విద్యాభివృద్ధి కోసమూ, ప్రవాసాంధ్రులలో నిరుద్యోగ నివారణం విషయమయి గృహ పరిశ్రమల ఏర్పాట్ల కోసమూ టిటాఘరాంధ్ర సంఘం సాగించిన కృషిని సమీక్షిస్తూ ఒక నివేదిక సమర్పించారు.

పిమ్మట నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది.

శ్రీ వాకపల్లి లక్ష్మీనారాయణ నాయుడు అధ్యక్షుడుగా, శ్రీ బళ్ళ లింగరాజు ఉపాధ్యక్షుడుగా, శ్రీ వై. తరణిరావు, బి. అప్పన్నబాబు, సంయుక్త కార్యదర్శులుగా, శ్రీ గుత్తి భోగయ్య కోశాధికారిగా, శ్రీ హరి బంధుదొర, వైతాల కాళిదాసుబాబు, చల్లా అప్పలస్వామి, యర్రామల్లేశం, కృష్ణారావు ఆచారి, మంగారావు మరి నలుగురు సభ్యులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు. కమిటీ సాధారణసభ్యులుగా మరి 50 మందిచేరుకోబడ్డారు.

వివేకానంద రోడ్డులో గల ఒక స్థలాన్ని "ఆంధ్ర భవన" నిర్మాణార్థం సత్వరమే కొని రిజిస్టరీ చేయించడానికి క్రొత్త కార్యవర్గం తీర్మానించింది.

పంచాయత్ రాజ్య దినోత్సవాలు:

"యథాప్రజా తథా రాజ్యం" నేటి సూక్తి

రాష్ట్రమంతటా ఉత్సాహం: వరంగల్లులో "రాగ రంగిణి" ప్రసార కార్యక్రమ ప్రారంభం

హైద్రాబాద్, నవంబర్ 4

ఈసారి నవంబరు 1కి ప్రత్యేక ప్రాధాన్యము ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలను మరింత శోభాయమానముగా చేస్తూ పంచాయత్ రాజ్య ప్రథమ వార్షికోత్సవాలు రాష్ట్రమంతటా జరిగాయి. ప్రజలు తమ కృషిని సమీక్షించుకొని ముందు కృషికై శపథాలు గైకొన్నారు.

పంచాయత్ రాజ్య ప్రథమ వార్షికోత్సవ వార్తలు వాడ వాడలనుండి మహాకార్యాలయానికి చేరుతున్నాయి. వాటి వివరాలను యీడిగువ ఇస్తున్నాం. బద్వేలు, మహబూబ్ నగర్ లలో జరిగిన ఉత్సవాల వార్తలు యీవరకే ప్రచురించి ఉన్నాం-సం.

వరంగల్

జిల్లా కేంద్రములో పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవం బహు వైభవముగా జరుపబడింది. కలెక్టరు మోపిన్ లీన్ సభ్యుడు, డిప్యూటీ అభివృద్ధి కమిషనర్ శ్రీ కె. బి. లాల్ ఉదయముపూట వరదన్న పేటసమితి జిల్లాకు క్రింది మూడు గ్రామాల్లో పర్యటించారు.

సాయంత్రము వరంగల్ జిల్లాపరిషత్తు ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. గ్రామ, బ్లాకు, జిల్లాపరిషత్తు స్థాయిల్లో గత ఏడాది అంతా అధికారులు, అనధికారుల మధ్య సామరస్యం ద్వారా అభివృద్ధి పథకాలు అమలు పరచబడినందుకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఇ. వి. రామనరసయ్య అభినందనలు తెలిపారు. కలెక్టరు గత ఏడాదిలో జరిగిన కృషిని సమీక్షించారు.

ప్రజాస్వామ్య సంస్థల ద్వారా లభించిన హక్కులను, బాధ్యతలను వినియోగించుకోడానికి ప్రజల్ని జాగరితుల్ని చేయాలని శ్రీ కె. బి. లాల్ అన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కనకరత్నమ్మ, మిర్జాషుకూర్ బేగ్, బి. కేశవరెడ్డి, మునిసిపల్ ఛయిర్మన్ ఆరెళ్ళ బుచ్చయ్యకూడా ప్రసంగించారు.

రాష్ట్ర సమాచార శాఖ జిల్లా యూనిట్ వారు యీ సందర్భముగా ఒక అభివృద్ధి పథకాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఇ. వి. రామనరసయ్య ప్రారంభోత్సవము చేశారు.

ఈ సందర్భముగా కలెక్టరు రాగరంగిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమముద్వారా ప్రతి పంచాయత్‌సమితి, జిల్లాపరిషత్తుల ద్వారా సాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నెలకొకసారి ఒక గ్రామము మండి ప్రసారము చేయబడుతాయి. జానపద గీతాలుకూడా యీ ప్రసారములో ఉంటాయి. ఈ రాగరంగిణి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి శ్రీ కె. బి. లాల్ అధ్యక్షత వహించారు.

ప్రదర్శనను 10వేల మంది తిలకించారు.

ఖమ్మం

ఖమ్మంలో కలెక్టరు శ్రీ బి. ఎన్. జయసింహా అధ్యక్షతన ప్రార్థనలతో పంచాయత్‌రాజ్య ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అధికార వికేంద్రీకరణము చాల ధైర్యవంతమైన చర్యఅని దీనివల్ల ప్రభుత్వము ప్రజలూ కూడా నిర్మాణ కార్యక్రమాల ద్వారా లాభపడగలరని ఇందుకై ప్రజలుకూడా ఎంతో శ్రద్ధాసక్తులతో ముందంజ వేయాలని శ్రీ జయసింహా తన అధ్యక్షోపన్యాసములో తెలిపారు.

జిల్లా పరిషదధ్యక్షుడు శ్రీ కె. వెంగళరావు స్వాగతోపన్యాసమిచ్చారు. వెనుకబడి ఉన్న జిల్లా అయి, సహజ సంపత్తులు లేని జిల్లా అయినప్పటికీ ఖమ్మంజిల్లా పరిషత్తు అభివృద్ధి కార్యక్రమాలను గణనీయముగా సాగించిందని ఆయన అన్నారు.

పంచాయతీ రాజ్యము రామరాజ్యముగా మారగలదని జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా అన్నారు. శ్రీ కోటపున్నయ్య (ఎం. పి) కూడా మాట్లాడారు. జిల్లాపరిషత్ డిప్యూటీ కార్యదర్శి శ్రీ రత్నాకరరావు సందేశాలు చదివారు.

రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

కర్నూలు

"భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ అధికార వికేంద్రీకరణను అమలు పరచడంతో ఆంధ్రులు అన్నిరాష్ట్రాల కంటె అగ్రస్థానం అలంకరించడమే గాక, ఆదర్శరాష్ట్రంగా పరిగణింపబడుట గర్వించదగినవిషయం" అని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి "పంచాయతీ రాజ్యం" ప్రథమ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ తెల్పారు.

ఈవార్షికోత్సవ దినోత్సవ సందర్భములో జిల్లా పరిషత్తు స్థానిక మునిసిపల్ హైస్కూలు ఆవరణలో అన్ని ప్రభుత్వ శాఖలు విడివిడిగా ప్రదర్శన శాలలు ఏర్పాటుచేశారు. ఈప్రదర్శన శాలలను జిల్లా కలెక్టరు శ్రీ టి. నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భములో బహిరంగసభ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ టి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

సభ ప్రారంభంలో జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ బి. నరసింగరావు కేంద్ర రాష్ట్రీయాయకులు పంపిన శుభ సందేశాలను చదివి వినిపించారు

తర్వాత జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి స్వాగతం తెల్పుతూ ఇలా అన్నారు;

"మనకు స్వరాజ్యం, స్వరాష్ట్రం వచ్చింది మరి ఇప్పుడు అధికార వికేంద్రీకరణ విధానాలద్వారావంచాయతీ సమితులు జిల్లా పరిషత్తులు ఏర్పాటుచేసిన ఫలితంగా ప్రజాస్వామ్యం సార్థకమైంది. ఈవిధంగా ప్రజాస్వామ్యాన్ని ప్రతిగ్రామంలో ప్రతి వ్యక్తి లో కలుగజేసుకోగలిగాము. ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలు చాలా వెనుకబడి వున్నాయి. శ్రీ రాయల శాలంలో రాయలసీమ రత్నాలసీమగా వుండి బ్రిటిషు కాలంలో రాళ్లసీమగామారి; ప్రస్తుతం తిరిగిరత్నాలసీమగా రూపొందుతున్నది.

మన జిల్లాలో పరిషత్తు ప్రారంభమైనప్పటినుండి ప్రతి గ్రామంలోను; ప్రతివిషయంలోను గ్రామ పంచాయతీలు శ్రద్ధతో అందరు కృషిచేస్తూన్నారు 100 జనాభాగల ప్రతిగ్రామానికి ప్రాథమిక పాఠశాల, భవనాలు ఏర్పాటుచేస్తున్నాము. 58 ఉన్నత పాఠశాలల్లో కేవలం పది భవనాలు మాత్రమేవుండేవి. ప్రస్తుతం దాదాపు 25 ఉన్నత పాఠశాలల భవనాలు నిర్మాణంలో వున్నాయి. మరియు జిల్లాలో మంచినీటి వసతులు; రవాణాదారులు కలుగజేస్తున్నది. ప్రభుత్వం మంచినీటి వసతులకుఅన్నిజిల్లాలకంటే అధికంగా రు. 8 లక్షలు కేటాయించినది. మరియు ప్రభుత్వము జిల్లా పరిషత్తు అధ్యక్షులను సమావేశపరిచి అప్పుడప్పటి పరిస్థితులను తెలుసుకోవడమేగాక, అధ్యక్షుల సూచనలు, మరి అవసరమైన విషయాలను తీసుకొంటున్నది. దేశములో ప్రతివారు ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన వికేంద్రీకరణ ఏలా జరుగుతుందో పరీక్షిస్తున్నారు. మనరాష్ట్రి అభివృద్ధినిబట్టి అమలుపరుచగలరు. అయితే రాజకీయ విభేదాలు లేకుండా, వర్గాలు, ముఠాలు లేకుండా ఐక్యముతో కృషి చేయాలి".

శ్రీ యుతులు మద్దూరు సుబ్బారెడ్డి (ఎం.ఎల్.సి.) మహబూబ్ అలీఖాన్ (ఎం.ఎల్.ఎ), డి. వి. సుబ్బారావు (ఎం.ఎల్.సి), ఇ. అయ్యపురెడ్డి (ఎం.ఎల్.ఎ), "పంచాయతీరాజ్య" విషయాలను వివరించారు. జిల్లా కలెక్టరు శ్రీ జి. వారాయణరెడ్డి పరిపాలన వికేంద్రీకరణ విషయాలను, ఆశయాలను వివరిస్తూ ప్రజల సహకారముతోపాటు శ్రమదానము అవసరమన్నారు.

తర్వాత విశేష ప్రదర్శనములు ప్రదర్శింపబడినవి. ఆరోజు ఉదయము ప్రభాత భేరి, బంగారుపేటలో శ్రమదానం చేయబడినవి.

నల్గొండ

పంచాయితీ రాజ్య ప్రథమవార్షికోత్సవం చాలా వైభవముగా ఇక్కడ జరుపబడినది. ఈఉత్సవ సందర్భంగా స్థానిక అధికారులు అనధికారులు విద్యార్థులు పోలీస్ వాద్యబృందముతో ఒక ఊరేగింపు తీసిరి. శ్రమదానంతో వీరంతాకలసి ఒక రోడ్ నిర్మాణముచేశారు.

ఈప్రజా పర్వదినంలో నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయం విద్యుత్ దీపాలతో అలంకరించబడినది. జిల్లా పరిషత్ భవన ముఖ ద్వారముపై "యథాప్రజా తథారాజ్యం" అని లిఖించబడినది. పంచాయితీరాజ్యదినోత్సవాన్ని నల్లగొండ జిల్లా పరిషత్ చెయిర్మన్ శ్రీ జి.యస్. రెడ్డి ప్రారంభించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్ ఖాన్ అధ్యక్షతవహించారు. బహిరంగసభలో శ్రీ జి.యస్. రెడ్డి ప్రసంగిస్తూ జిల్లా పరిషత్తు సంవత్సరంలో సాధించిన అభివృద్ధిని వివరించారు. ప్రజాస్వామ్య పరిపాలన జయప్రదం కావడానికి అధికారులు అనధికారుల మధ్య సహకారభావం, ఐక్యత ఎంతో అవసరం, అన్నారు. సహకారం ఐక్యతను పెంపొందించుకోక ఒకరిపైఒకరు అధికారం, పెత్తనంచలాయించుకొనిన

బాధాకరమును హేయకరము అగు

తామర ఇతర చర్మ వ్యాధులను పోగొట్టుకోండి

శరీరమంతటా అవి పాకిపోవచ్చు

తామర, తీటలు-దురదలు, మేహ తామరలు వంటివి అంటువ్యాధులు. కుటుంబంలో ఇతరులకు కూడా రావచ్చు. అమృతాంజన్ లిమిటెడ్ వారి రింగ్‌వర్మ్ ఆయింటుమెంటు అట్టి చర్మవ్యాధులను శీఘ్రముగా విరసాయకరంగా నివారించును.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంటు దబ్బా ఒకటి ఎప్పుడూ ఇంట్లో అందుబాటుగా ఉంచుకోండి.

అమృతాంజనము లిమిటెడ్ వారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్

అమృతాంజన్ లిమిటెడ్

14/15, అజ్మీరీ రోడ్డు, మద్రాసు-6 బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ

6-A1166

లెట్స్ మిక్‌శ్చర్

జీర్ణాన్ని నివారించి భోజనానంతరం కలిగే కడుపు నొప్పిని పూర్తిగా పోగొడుతుంది

సులభంగా కాలం గడపడానికి తోడ్పడుతుంది

కడుపులో మంట పుట్టించే అమ్లములనుంచి రక్షించి కడుపు నొప్పిని అతి శీఘ్రంగా తగ్గిస్తుంది. ప్రపంచ మంతటా 80 ఏళ్ల బట్టి డాక్టర్లు సిఫారసు చేస్తున్నారు.

పిల్లలకు: పిల్లల కడుపునొప్పులకు కూడా హ్యూలెట్స్ మిక్‌శ్చర్ దివ్యంగా పనిచేస్తుంది.

అజీర్ణ విరేచనాలకు నల్లమందు కలసిన హ్యూలెట్స్ మిక్‌శ్చర్ వాడండి.

సి. జె. హ్యూలెట్ & సన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

66/A. నైనియప్పనాయక్ స్ట్రీట్, మద్రాసు-3

WF-CIH-1125

14 వ సంయుక్త వారము

అశ్వరాజ్ వారి

* దీపావళి *

(నరకాసురునికథ)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, సావిత్రి.

జగత్ సైదాబాదు — సెలెక్టు బొల్లారం

జి. ఆర్. టాకీస్ హన్మకొండ. — తీరందాజ్ కరీంనగర్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

తదుపరి మార్పు

ప్రభాత్: సూర్యాపేట — కృష్ణా: నిజామాబాద్

(Nima) పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారము!

శ్రీ విశ్వభారతీ ఫిల్మ్స్: "బర్సాత్‌కిరాత్"

అశోక్ హైదరాబాద్. — మనోహర్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్

(Trupix) —విజయ విడుదల.

6 వ సంయుక్త వారము

అశోక్ పిక్చర్స్: కల్పన

తా॥ అశోక్‌కుమార్, పద్మిని, రాగిణి, ఎస్. నజీర్, సుందర్,

రాయల్ & కృష్ణా హైద్రాబాదు — అలంకార్ సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 2-0, 6-15, 9-30.

హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) —జగత్ పిక్చర్స్ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, నవంబర్ 6

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని 7-00 తె-వా, 7-15 అమరవాణి (విజయవాడ నుండి రిలే) 7-30 ఎస్. బి. దేశ్‌పాండే: 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్కెట్ట్యూన్స్ 8-35 సుబద్ధసంగీత్ 8-45 పిల్లలకు కొత్త పాటలు, 9-00 "బచ్చోం కేలియే" (పిల్లలకు) 9-30 వ్రి సారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, స్త్రీల కార్యక్రమం, 1-45 విశ్రామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం చిన్న పిల్లల కార్యక్రమము, 3-00 వాతావరణ సూచన, వ్రిసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" దొంగ నాటిక రచన: పి. సాంబశివరావు లలిత్ సంగీత్, 7-00 తె-వా, 7-15 కన్నడప్రోతలకు లలిత్ సంగీత్, 7-30 ఉర్దూ నాటిక, 8-00 చిత్రసీమ, 8-30 ఎస్. బి. దేశ్‌పాండే 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 షేక్ దావూద్: తబ్లా 10-00 ఎస్. బి. దేశ్‌పాండే: ఖయాల్ కామోద్ ఖలీఫా ఘులామ్ హుస్సేన్: తబ్లా 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిదరాబాద్-బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 8-45 సులోచనా మహాదేవన్ నేతి శ్రీరామ శర్మ: వయొలిన్ వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె. 2-10 శాస్త్రీయ సంగీతం. 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము కలసి మెలసి బ్రతకటం, గ్రామాలలో సహకార యత్నాలపై రూపకము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం సహకార గేయాలు, 7-30 సులోచనామహాదేవన్ 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 వీణ ధనమ్మాళ్: వీణ 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

367.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తి రంజని, 7-00 తె.వా, 7-15 అమరవాణి, 7-30 త్యాగరాజ కీర్తనలు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, చిన్న పిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 డి.సూర్యప్రభ: వయొలిన్ 1-00 లలిత సంగీతం: 1 30 వాద్య సంగీతం, టి ఎస్. రాజరత్నం పిళ్ళై: నాదస్వరం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 విశ్వామిత్ర నాటిక, రచన: వింజమూరి శివరామరావు, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తాచిత్రాల సమీక్ష జి. జాన్ 7-40 లలితసంగీతం: పి వి. సుబ్బలక్ష్మి 8-00 షేక్ మదీనా సాహెబ్, 9-00 అం.వా, 9-15 లలితసంగీతం: పి.వి. సుబ్బలక్ష్మి, 9-30 ఢిల్లీనుండి రిలే 9.45 శాస్త్రీయ సంగీతం, 10-00 డి. సూర్యప్రభ: వయొలిన్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

లారీబోల్తాపడి 11 మంది మరణం

హైద్రాబాద్, నవంబర్ 4

అనంతపురం జిల్లా సిద్ధిరామాపురం వద్ద ఇనుపచువ్వలు తీసుకు వెళుతున్న లారీ బోల్తా పడిన ప్రమాదంలో 11 మంది చనిపోయారు. ఒక కొండవద్ద లారీ మలుపు తిరుగుతుండగా యీ ప్రమాదం జరిగింది.

చనిపోయినవారిలో డ్రయివరు కూడా ఉన్నాడు.

మద్రాసు రేవులో ఆడకూలీలను చేర్చుకోరా?

మద్రాసు, నవం 4

మద్రాసు రేవు ట్రస్టు అధికారులు అసలు ఆడ కూలీలను నియమించుకోరాదన్న ప్రతిపాదనను ఆలోచిస్తున్నారు. (పెఫెన్)

శ్రద్ధాంజలి:

కీ. శే. కురుగంటి సీతారామయ్య

డా॥ బి. రామరాజు

భాగ్యనగరాంధ్రుల కనుమెరగింది కాలం. ఎవరికీ తెలియకుండానే ఒక సంవత్సరం గడచిపోయింది. కీ. శే. కురుగంటి సీతారామయ్యగారు పరమపదించి ఏడాదిదాటింది. వారు గతించిన తరువాత అక్కడక్కడ కొన్ని సంతాపసభలు జరిగినవి. కొన్ని పత్రికల్లో వారినిగూర్చిన వ్యాసాలు ప్రచురింపబడినవికూడా. అన్ని సభల్లోను, అన్ని వ్యాసాల్లోను సక్రమంగా చెప్పబడిన కొన్ని విషయాలున్నవి. కురుగంటివారు ఖండితవాది అనీ, సాహిత్య తపస్వి అనీ మహా పరిశోధకుడనీ ఆయనను పొగడుతూ, యువకులైన వారంతా కీర్తిశేషుల సాహిత్య దీక్ష అలవరుచుకోవలెననీ, ఆయన గ్రంథాలు ప్రచురంలోకి రావలెననీ, అముద్రితాలుగా ఉండిపోయినవారి గ్రంథాలు, వ్యాసాలు ప్రకటింపబడవలెననీ అందరూ అంగీకరించినారు. మనం ఈ పనులుచేస్తేనే నిజంగా వారిఋణం తీర్చుకోగలమనీ, వారి ఆత్మకు శాంతి కలుగుతుందనీ అనుకున్నాము. ఇవేవీ ఆచరణలోనికి రాలేదు సరికదా మనం అసలు కురుగంటి వారినే మరచిపోయినాము. ఇది నిజంగా విచారింపదగిన విషయం. తెలుగు తేదీ ప్రకారంగా 24-10-1960 నాటికి వారు పరమపదించి సరిగా సంవత్సరమౌతుంది. ఆంధ్ర సాహిత్యాభిమానులందరికీ ఒకసారి కురుగంటి వారిని జ్ఞాపకం చేయటం నా కర్తవ్యమని భావిస్తున్నాను.

సీతారామయ్యగారు తెనాలి తాలుకా వేమూరుగ్రామంలో సుప్రసిద్ధ వైదిక కుటుంబంలో జన్మించినారు. చిన్నప్పుడే వేదాధ్యయనము, శాస్త్రాభ్యాసము తండ్రిగారివద్దనే జరిగినవి. ఇంగ్లీషు చదువు ఆలస్యంగా ఆరంభమైనా 1917 లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలయందు సంస్కృతం ఐచ్ఛికంగా ప్రెసిడెన్సీ కంతటికీ మొదటివారుగా ఆనర్సు పరీక్షలో కృతార్థులైనారు. రెండేండ్లు స్కూళ్ళ ఇనస్పెక్టరుగా పనిచేసి సత్యాగ్రహోద్యమంలోకి దిగి ఉద్యోగం వదులుకున్నారు. కాంగ్రెసులో చేరి జాతీయ విద్యాప్రచారార్థం బెజవాడ, కొవ్వూరులలో ప్రిన్సిపాల్‌గా పనిచేసినారు. కొన్నాళ్ళు "లా" చదివి ప్లీడరీ వృత్తి నవలంబించినారు. తొందరగానే ఆ వృత్తికూడ మానుకున్నారు. తంజావూరు సరస్వతీమహాలైబ్రరీలో కొంతకాలం ఉండి అక్కడి అముద్రిత గ్రంథాలకు డిస్క్రిప్టివ్ కాటలాగ్ సిద్ధంచేసినారు. 1931 వరకు సీతారామయ్యగారి జీవితం ఆర్థికంగా ఒడుదొడుకులతోనే సాగింది. 1933 సంవత్సరంలో వారికి మన హైద్రాబాద్ నిజాం కళాశాలలో సంస్కృతాంధ్రోపన్యాసక పదవి లభించింది. వారి జీవితానికి కొంత నిలుకడ కలిగింది. పదిహేను సంవత్సరాలీఉద్యోగంలో ఉండి ఎందరికో విద్యాదానంచేసి, శిష్యులను దిద్దితీర్చి, వ్రాయదలచినవి వ్రాసి, చేయదలచినవి చేసి ఆంధ్ర వాఙ్మయంలో చిరమైన యశస్సును ఆర్జించుకున్నారు. రిటైరైన తరువాత ప్రభుత్వ సమాచారశాఖలోను, దక్కన్ రేడియోలోను, ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయంలో నూ సంస్కృత అకాడమీలోను పనిచేసినారు. చనిపోవుటకు పూర్వం ఒక గంట ముందువరకుకూడా వారి సాహితీయాత్ర సాగుతునే ఉండింది. 4.11-1959 నాడు మూడు గంటలప్పుడు వారు తమ కలమును ఓరకు పెట్టినారు. అటుతరువాత గంటలో గంటన్నరలో ఈ లోకాన్ని విడిచినారు. చచ్చేవరకూ సాహితీవ్రతం ఇంతదీక్షగా చేసినవాళ్ళు మనకు చరిత్రలో ప్రేళ్ళమీద లెక్కపెట్టదగినంతమంది మాత్రమేలభిస్తారు.

శ్రీ సీతారామయ్యగారు ఎన్నో ప్రశస్తమైన గ్రంథాలు రచించినారు. 1. తంజావురాంధ్రనాయక రాజచరిత్ర 2. ఆదర్శప్రభువు. 3. కొందరు తంజావూరు కవులు - పండితులు, 4. నవ్యాంధ్ర సాహిత్య విధులు, 5 కథాత్రయి, 6. అలంకారతత్వ విచారము, 7. లవంగి, 8. శాతకర్ణి మున్నగునవి పుస్తకాలరూపంగా వెలువడిన వారిరచనలు. ఇవికాక విమర్శనాత్మకములు పరిశోధనాత్మకములూ ఐన వ్యాసాలు ఎన్నో పత్రికల్లో ప్రకటించినారు.

1. శాతవాహనులు, 2. సంస్కృతం స్టడీస్, 3. షడ్దర్శనములు, 4. దాక్షిణాత్య దార్శనికులు వంటి గ్రంథాలు అముద్రితాలుగా ఉన్నవి. ఉస్మానియా యూనివర్సిటీ సంస్కృత అకాడమీలో ఉండి సిద్ధంచేసిన డిస్క్రిప్టివ్ కేటలాగ్స్ రెండు సంపుటములు అచ్చుకానున్నవి.

కీర్తిశేషుల అముద్రిత గ్రంథాలనూ వివిధ వ్యాసములనూ అచ్చువేయుటకు వారి అల్లుడైన శ్రీ పిల్లలమర్రి వెంకట హనుమంతరావుగారు నడుముకట్టినారు. సాహిత్యాభిమానులందరూ వారికి అండగా నిలిచి ఆర్థికంగా తోడ్పడితే ఈ కార్యం సులభ సాధ్యం. లేకపోతే కానిపని.

ఈ సందర్భంలో నాదొక మనవి. శ్రీ సీతారామయ్యగారు స్థాపించిన సంస్థలూ, తోడ్పడిన సంస్థలూ, నిర్వహించిన సంస్థలూ హైద్రాబాదులో కొన్ని ఉన్నవి. ఆయా సంస్థలవారు చొరవ చేసికొని ముందుకువచ్చి కావలసిన ఆర్థికస్తోమత సమకూర్చవలెననీ మనవి. కీర్తిశేషులకు ఎందరెందరో ప్రత్యక్ష శిష్యులు, పరోక్ష శిష్యులూ, అభిమానులూ ఉన్నారు. ఎవరో ఒకరు ముందుకువచ్చి ఈ పని ప్రారంభిస్తే వీరంతా తప్పక ఆర్థికంగా తోడ్పడుతారు. ఈ సందర్భాన ఒక ఉపాయం మనవిచేస్తాను. ఇప్పుడు మనకు ఆరేడు దినపత్రికలున్నవి. ఏ పత్రికవాళ్లయినా అభిమానించి కురుగంటివారి నిధిఅని ప్రారంభంచేస్తే రెండుమూడు మాసాల్లో వారి పుస్తకాలన్నీ అచ్చు కావటానికి తగిననిధి ప్రోగుకాగలదు. ఈ విధంగా వారి గ్రంథాలు అచ్చువేసి ఋణం తీర్చుకొన్న వారం కాగలము. లేకపోతే అపరాధాలకు కారణమైన "ఆంధ్రాభిమానం" ఉండనే ఉంది. కీ. శే. కురుగంటివారికి సాంవత్సరిక శ్రద్ధాంజలి సమర్పిస్తూ ముగిస్తున్నాను.

(4.11-1960 నాడు కీ. శే. కురుగంటి ప్రథమవర్ధంతి.)

మూడో ప్రణాళికలో పరిశ్రమలకు ప్రాధాన్యం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

హైద్రాబాద్, నవంబరు 4

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వము అత్యధిక ప్రాధాన్యము యివ్వడానికి నిర్ణయించిందనిముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ఉత్పాదకమండలి 4 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

కొత్త పరిశ్రమల స్థాపనకై ప్రయివేటు పెట్టుబడి దారులకు ప్రభుత్వం అన్ని సహాయ సౌకర్యాలూ కల్పిస్తుందని ఆయన అన్నారు.

ఆమ్మకము పన్ను వ్యవహారాల్ని గురించి, విద్యుచ్ఛక్తి సప్లయినిగురించి పారిశ్రామికులకుగల ఇబ్బందుల్ని పరిష్కరించడానికి ప్రభుత్వము ఒక నెల రోజుల్లో నిర్ణయించగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మొదటి రెండు ప్రణాళికలవల్ల పారిశ్రామికముగా ఏమీబాగుపడలేదనీ మైసూరు, మద్రాసు, బొంబాయి రాష్ట్రాలవలె అభివృద్ధి చెందలేదనీ కాగా మూడో ప్రణాళికలో పరిశ్రమల్ని పెంచాలని రాష్ట్రము నిర్ణయించిందనీ శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

రాష్ట్ర ఉత్పాదక మండలివారు సిమెంటు, పంచదార పరిశ్రమలకు కమిటీల్ని నిర్ణయించినట్లే ఇతర పరిశ్రమలపట్లకూడా శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.

సమావేశానికి రాష్ట్రవాణిజ్య పరిశ్రమల ఛేంబర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. ఖండారి అధ్యక్షత వహించారు.

మండలివారు నిర్వహించిన పారిశ్రామిక ఉత్పాదన కోర్సులో శిక్షణ పొందినవారికిముఖ్యమంత్రి సర్టిఫికెట్లు పంచారు.

మండలి కార్యదర్శి, ఫ్యాక్టరీల ఛీఫ్ ఇన్‌స్పెక్టరు అగు శ్రీ ఎ రామమూర్తి ధన్యవాదాలర్పించారు. —

కేంద్ర ఎన్నికల సంఘ ఎన్నికలు

సవాలుచేస్తూ కాంగ్రెస్ అధ్యక్షునికి లేఖ

న్యూఢిల్లీ, నవంబరు 4

కేంద్ర కాంగ్రెసు ఎన్నికలకమిటీకి రాయిపూర్ ఎ ఐ. సి. సి. సమావేశములో ఐదోసభ్యుని ఎన్నికను వాయిదా వేయడాన్ని కాంగ్రెసు సోషలిస్టు ఫారంకు చెందిన కొందరు ఎ. ఐ. సి. సి. సభ్యులు సవాలుచేసినట్లు తెలుస్తున్నది

ఈ వాయిదావలన మొదటి బ్యాలెట్ అనంతరము ప్రకటించిన నలుగురి ఎన్నిక చెల్లనేరదని ఒక సభ్యుడు కాంగ్రెసు అధ్యక్షునికి లేఖ వ్రాశారు. — —

50 లక్షల ఖురాన్ ప్రతులు

జకార్తా, నవం 4

ఖురాన్ ప్రతులు 50 లక్షలు సప్లయి చేసే నిమిత్తం ఇండోనీషియా ప్రభుత్వం ఒక జపాన్ సంస్థతో ఒప్పందంపై సంతకం చేసింది (పెఫెన్)

నిత్యావసర వాడకపు వాస్తవాలు

వ సస్సు కిల్వనూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, నవంబర్ 4

(క్వింటల్ ధరలు)

	రు. న.	రు.న.
నానకరాలు	54-40	62-50
గర్కలు	56-40	48-70
పాలకుర్లు	59-80	61-20
24 నంబర్లు	65-20	67-25
బంగారుతీగెలు	60-70	66-10
గుజ్జులు	61-60	64-30
గొబ్బెలియ్యం	45 50	47-80
కుసుమలియ్యం	58-90	60-75
దొడ్డు లియ్యం	49-15	55-85
నెంబర్లు కొ॥	51-80	60-15
సాంబర్లు		
కొత్త సాంబర్లు	64-70	67-2
నూకలు	48-00	47-00
వరంగల్ సాం॥	69-80	74-10
బన్సీగోధుమలు	65- 0	67-00
శర్బతి గోధుమలు	67-77	71-50
యెర్రి గోధుమలు	58-60	57 00
కుస్సులు	68-00	68-50
కందులు పెద్దవి కొ॥	46-44	49-12
కందులు చిన్నవి కొ॥	41-00	42-87
మినుములు	43.00	46-44
పెసలు	46-00	47-00
బెల్లం	36-00	45-00
పెసళ్ళు కొ॥	44-63	46-44
తెల్లజొన్నలు	47-10	49-50
పచ్చజొన్నలు	37-00	37-50
మిరపకాయలు	150-00	207-00
పసుపు	108-00	109-00
ఉల్లిగడ్డ కొ॥	20-00	29-00
చింతపండు కొ॥	55-00	100-00
నల్ల పులువలు	39-75	40-00
తెల్లనువ్వులు	100-00	120-00
నల్లనువ్వులు	42 00	43.50
పెద్ద కందిపప్పు	67-00	69-66
చిన్న కందిపప్పు	58-00	60-75
శెనగపప్పు	56-25	57-25
పెసరపప్పు	58-00	60-00
మినప పప్పు	63-00	64-30
ఆముదాలు	64-00	66-00
అంకపిండి	42-00	42-87
ఇలాతికాయ చి॥	70-00	78-00
యెర్రనువ్వులు	98-00	105-00
యెర్ర బొబ్బర్లు		
అల్లా		
యెల్లిగడ్	35-00	52-00
వల్కనూనె	200-00	
(10 కిలో గ్రాములు)		
పత్తిగింజలుచిన్నవి కొ॥	39-00	40-00
లంకపప్పు	37-51	39-30
ధనియాలు	110-00	117-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినసరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

మంచిర్యాల మునిసిపాలిటీ

హైద్రాబాద్, నవంబర్ 4

ఆదిలాబాదు జిల్లాలోనిమంచిర్యాల పట్టణ మునిసిపాలిటీని నవంబరు 1 వ తేదీ నుంచి నగర మునిసిపాలిటీగా పైగ్రేడుకు పెంచడానికి ప్రభుత్వం ఆదేశించింది.

గొప్పవేలం అమ్మకము

మూసాబ్ టాంక్ ప్రదేశములో ఆరోగ్యప్రదమైన వాతావరణముతో గలిగి, నవాబ్ హిమాయత్ నవాజ్‌గంజ్ మరియు పోలీసు ఆఫీసర్స్ మెస్‌లకు మధ్యనగల రెండంతస్తుల అందమైన బంగ్లా ఖాళీగా వున్న దానిని.

6-11-1960 ఆదివారం ఉ॥ 10 0 గం॥ వేలం వేయబడును.

ఈ బంగ్లా అధునాతన వసతులతో అనేకమైన గదులు, హాల్స్, వరండాలు, స్నానాల గదులు, విడి ఇండ్లు గలిగి, నల్లా, లైటు, ఫ్లష్ మున్నగు సౌకర్యములతో అందమైన దానిని మాదే ఎక్కువ పాటదారుపేర అమ్మబడును.

వివరములుగల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

జె. మూసా & సన్స్

గవర్నమెంట్ అండ్ బోనఫైడ్ పబ్లిక్ అక్షనీర్స్

దివాన్ దేవిడి ఫోన్: 5111

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890

	హైద్రాబాద్, నవం 4
బంగారం	134 75
ఆర్నోక్ గోల్డ్	135 00
సవరన్	88.50
వెండి 100 తు॥	223 50
చిల్లర	2.25

జంటనగరములలో వింతగా చెప్పుకొను చున్నారు!

* ఛలియా *

తా॥ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, శివవారము

దిల్‌షాద్ సుల్తాన్ బజార్

ప్రకాష్ మంగల్ హాట్

మినర్వా సికింద్రాబాద్.

ఆటలు: 6-30 మరియు 9-30 శుక్ర, శని, ఆదివారములు సా॥ 3-15 గం. మ్యాటినీలు.

జనతా చిత్రా రిలీజ్.

నేటిరాత్రి — నేటిరాత్రి

పొన్నలూరి బ్రదర్సువారి

కాడెద్దులు ఎకరంనేల

సాగర్ హైద్రాబాద్. — రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు: 3-00, 6-30 మరియు 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

ఈస్టుఇండియా విడుదల.

(Trupix)

జైనేడు జాతర

ఆదిలాబాద్, నవంబర్ 4

ఆదిలాబాదు జిల్లా జైనేడులో శ్రీనారాయణస్వామి జాతర నవంబరు 8 వ తేదీ వరకు జరుగుతుంది. ఈఉత్సవాలు అక్టోబరు 31 వ తేదీన ప్రారంభమైనాయి. ప్రతిఏటాఇక్కడ జాతర జరుగుతుంది.

35 వ సంయుక్త వారం

గురుదత్ సమర్పించు

చౌధ్వీంకా చాంద్

ప్రభాత్ హైద్రాబాద్.

ఆటలు: 3-15, 6-30, 9-30. గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

- జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

(Trupix)

12 వ సంయుక్త వారం

పి. వి. వి. యస్. యమ్. వారి

భక్తి విజయమాల

తా॥ యన్. టి. రామారావు, అంజలి, ఎస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ.

దీపక్ హైద్రాబాద్. — అజంతా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రాజరాజేశ్వరి - వరంగల్

శ్రీ ప్రభాత్ - నిజామాబాదు

మీ సీట్లను ముందుగా బుక్ చేసుకోండి. ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్

— అమర్ పిక్చర్స్ విడుదల.

(Nima)

నేటిరాత్రి — నేటిరాత్రి

ఫిలిమ్ మేకర్స్ సమర్పించు

తీర్ ఔర్ తల్వార్

తా॥ శశికళ మరియు కామగాన్.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్.

ఒకేప్రాయము:

యాకుత్ మహల్ హైద్రాబాదు — సుభాష్ ముషీరాబాద్ & పిక్చర్‌హౌస్ హైద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు రీగల్-లాతూర్. గుల్బర్గా-ఔరంగాబాదు.

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.



నేటిరాత్రి — నేటిరాత్రి

నటరాజ ప్రొడక్షన్స్

కాలాఆధ్మి

తా॥ అశోక్‌కుమార్, శ్యామ, రాజ్ మెహర, మినోముంతాజ్, జానీవాకర్.

నిర్మాత, దర్శకుడు: వేద్ మదన్. — సంగీతం: పత్తూరామ్.

జమ్‌ఖుద్ మహల్ హైద్రాబాదు — లిబర్టీ హైద్రాబాదు

నేడు, రేపు. 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30. — నేడు, రేపు. 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సెక్రెటరీ కార్యాలయము తేది: 7-11-1960

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క నిలిపివేయబడిన సమావేశమును 9-11-1960 సా॥ 4-0 గం॥ దారుషఫా కార్పొరేషన్ హాలులో జరిపి దిగువ అంశముల చర్చించబడును.

అంశములు:- ఎజెండా నెం. 3 తే. 21-10-1960 లోని 3 నుండి 21 వరకు గలవి.

అంశములు:- ఎజెండా నెం. 4 తేది 27-10-1960 లోని 23 నుండి 25వరకు గలవి.

సెక్రెటరీ
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

ఇసుక వేలం నోటీసు

మేడిచల్ తాలూకాలో వుండబడే వాగులలోను, మరియు కాల్వలలోను ఇసుక మేడిచల్ తహశీల్ కార్యాలయములో తేది 15-11-60తేదీన మధ్యాహ్నం రెండుగంటలకు తహశీలుదారుగారిచేగాని, డిప్యూటీ తహశీలుదారుచేగాని యీ క్రింద నుదహరించిన షరతుల ప్రకారము వేలము వేయబడును.

షరతులు

1. వేలములో పాల్గొనే ప్రతివ్యక్తి రెండువందల రూపాయలు ధరావతు రకముగా కట్టి వేలము పాడే హాలులో కూర్చొనవలయును.
2. హెచ్చు పాటదారు పేరట వేలము కొట్టివేయబడును.
3. హెచ్చు పాటదారు వేలము తనపేర కొట్టివేసిన వెంటనే వేలము రకములో నూటికి 15 వంతులు వెంటనే దాఖల్ చేయవలయును.
4. మిగిలిన రకము వేలము ధృవపరచిన 15 రోజులలో కట్టి తదుపరి పని ప్రారంభించుకొనవలయును. అట్లు రకము కట్టనిచో తిరిగి వేలం దారు బాధ్యతమీద వేలము వేయబడుము. అందులో మొదటివేలముకంటె ఇప్పటి వేలము రకము తక్కువయిన యెడల మొదటపాడిన వేలంధారివద్ద నుండి తక్కువయిన రకము లాండు రివెన్యూ బాకీగా వసూలుచేయబడును.
5. ఇసుక తీసుకొనునప్పుడు భూమిలో వుండబడిన వృక్షములకుగాని మరియు యితర వస్తువులకుగాని భూమికిగాని ఏ విధమయిన నష్టము కాకుండ చూడవలయును. అట్లు ఏ విధమైన నష్టము జరిగినా అట్టి నష్టపరిహారము వేలముదారు వద్దనుంచి లాండు రివెన్యూ బకాయగా వసూలు చేయబడును.
6. వేలము కౌలు ముద్దతు 1-1-1961 నుంచి 31-12-1961 వరకు వుండును.

తహశీల్ దారు

మంచిర్యాలలో ప్లానింగ్ మంత్రికి ఘనస్వాగతం

ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

మంచిర్యాల, నవం 4

రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి బెల్లంపల్లి నుండి ఇక్కడికి రాగానే మంచిర్యాల ప్రజలు ఆయనకు ఘనస్వాగతమిచ్చారు. మున్సిపల్ అధ్యక్షుడు శ్రీఎస్.ఎల్. కాంతం, మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. హనుమాన్లు పూలమాలలు వేశారు.

తరువాత గాంధీపార్కు సమీపంలోని మున్సిపల్ స్థలంలో బాలికా పాఠశాల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపనం గావించారు. ఈభవననిర్మాణ వ్యయాన్ని పట్టణ మునిసిపాలిటీ, జిల్లా పరిషత్తు కలసి భరిస్తాయి.

మంత్రి తమ ఆహ్వానాన్ని అంగీకరించి శంకుస్థాపనం గావించినందుకు మున్సిపాలిటీ ప్రజల తరపున అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణానికై సగం ఖర్చును భరించడానికంగీకరించిన జిల్లా పరిషత్తు వారికి కూడ ధన్యవాదాలు చెప్పారు.

బెల్లంపల్లిలో స్వాగతం

అంతకుముందు మంత్రికి బెల్లంపల్లి స్టేషన్‌లో తాండూరు కాలరీస్ కార్మికులు ఘనమైన స్వాగతమిచ్చారు. స్టేషన్ నుండి గ్రామంలోనికి జయజయధ్వానాలతో ఊరేగింపు తీయబడింది. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నర్సారెడ్డి, స్థానిక శాసనసభ్యుడు శ్రీ కోదాటి రాజమల్లు కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ సాయబెల్లి, మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కృష్ణారావు శ్రీ రంగారెడ్డికి పూలమాలలువేసి సత్కరించిరి.

ఉప్పాడ గ్రామంలో బావి, రోడ్డు నిర్మాణం

వైభవోపేతముగా పంచాయతీ రాజ్య దినోత్సవం

ఉప్పాడ, నవం 4

తూర్పు గోదావరి జిల్లా ఉప్పాడ గ్రామప్రజలు నవంబర్ 1 వ తేదీన పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె.ఎన్. సింగ్ ఆధ్వర్యమున పంచాయతీరాజ్య దినోత్సవాన్ని వైభవముగా జరుపుకున్నారు. గ్రామంలోని అన్నిపార్టీల పెద్దలు గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో సహా ఉదయం ఊరేగింపు జరిపిరి. రాత్రి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటము వైద్యరాజ పాలంకిసూర్యనారాయణ కవిగారిచే ఆవిష్కరించబడింది.

ఉదయం మంచినీటి బావి, 333 అడుగుల పొడవుగల మట్టిరోడ్డునిర్మాణములో ప్రజలు శ్రమదానం చేశారు. స్థానిక హైస్కూలు ఎ.సి.సి స్కౌట్లు, ఉపాధ్యాయులు కూడ శ్రమదానములో పాల్గొన్నారు.

మధ్యాహ్నము బాల బాలికలకు ఆటలపోటీలు నిర్వహించబడినవి. బహిరంగసభ, బహుమతుల ప్రదానముతో కార్యక్రమము జయప్రదముగా ముగిసింది.

పసిపిల్ల గాజుల అపహరణ

ఫీల్ఖానాలోని ఒక వ్యాపారస్తుని ఇంట ఒకడు ప్రవేశించి 2 నెలల పసిపిల్ల చేతికి గల బంగారు గాజులుదొంగిలించుకుపోయాడు. తల్లి, పిల్ల నిద్రిస్తుండగా యీ దొంగ ఇద్దరికీ మెలుకువ రాకుండానే దొంగతనం నిర్వహించుకొని వెళ్ళాడు. అంతతోచాలక పసిపిల్ల వంటి మీద షర్టు తీసుకోబోతుండగాపిల్లలేచిపడ్చింది. దానితో ఆతడు సారిపోయాడు.

రాక పోకలు

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నవంబరు 8 నుండి 12 వరకు విశాఖపట్నం, అరకు, మాచ్‌ఖండ్‌ల పర్యటనార్థం వేసుకొనిన కార్యక్రమం అనివార్యమైన పరిస్థితులవల్ల రద్దు చేయబడింది

ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎమ్. నరసింగరావు నవంబరు 5 వ తేదీ ఉదయం బయలుదేరి అమంగల్ మీదుగా తలకొండపల్లి, పహాడిషరీఫ్, కలవకుర్తిరోడ్, మహబూబునగరం జిల్లాలలో పర్యటిస్తారు. నవంబరు 7 వ తేదీ సాయంత్రం తిరిగి హైద్రాబాదుకు వస్తారు.

ఎక్సైజు, లఘు పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నవంబరు 8 వ తేదీ ఉదయం బయలుదేరి ఆర్మూర్ వెడతారు. అక్కడి నుండి లక్సెట్టిపేట, చెన్నూరు, మంచిర్యాల, ఆసిఫాబాదు, రాజ్‌పూర్, మానిక్‌నగర్ (చాందా జిల్లా), బెల్లంపల్లి, కడలంకి వెళ్ళి నవంబరు 11 వ తేదీ ఉదయం హైద్రాబాదుకు తిరిగి వస్తారు. ఆయన తిరిగి నవంబరు 11 వ తేదీ సాయంత్రం విమానంలో బయలుదేరి కొత్త ఢిల్లీ వెడతారు. అచ్చట కేంద్ర మద్యపాన నిషేధ సంఘం సమావేశంలో పాల్గొని నవంబరు 14వ తేదీ ఉదయం హైద్రాబాదుకు చేరుకుంటారు.

ప్రణాళికాశాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నవంబరు 7 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి దుబ్బాక, తోర్నాల, పుల్లూరు, సిద్దిపేటలకి వెళ్ళి అదేరోజురాత్రి హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

ప్రణాళికాశాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నవంబరు 6 వ తేదీ సాయంత్రం బయలు దేరి పటంచెరువెళ్ళి అదేరోజురాత్రి హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

ధర్మాదాయాలు, సహకార శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి నవంబరు 7వ తేదీ సాయంత్రం బయలుదేరి రాజమండ్రి వెడతారు. అక్కడినుండి అమలాపురం, కాకినాడలకి వెళ్ళి నవంబరు 11వ తేదీ ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

ప్రముఖ కమ్యూనిస్టు రాజీనామా

కరీంనగర్, నవం 4

కరీంనగరం తాలూకాకు చెందిన చెంజర్ల గ్రామపంచాయతి అధ్యక్షులు శ్రీ కొమరయ్య తన కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి గతనెల 26 వ తేదీన రాజీనామా ఇచ్చి కాంగ్రెసు సభ్యత్వం యిప్పించవలసిందిగా జిల్లా కాంగ్రెసు కమిటీని కోరారు.

సెంట్రల్ రైల్వే

నోటీసు

1960 నవంబర్ 5వ తేది నుండి 333 డౌన్ రాయ్‌పూర్, సికింద్రాబాద్ ప్యాసింజర్, 330 అప్ సికింద్రాబాద్, పూనా ఫాస్టు ప్యాసింజర్, 437 డౌన్ మహమ్మదాబాద్, బీదర్, సికింద్రాబాద్ మిక్స్‌డ్ ప్యాసింజర్ మరియు 479 డౌన్, హైద్రాబాద్- సికింద్రాబాద్ షటిల్ రైళ్ళు, సికింద్రాబాద్ వాడి స్టేషనుల మధ్య మార్పుచేయబడిన వేళలలో నడుపబడును. ఈ రైళ్ళ మార్పుబడిన వేళలను సంబంధించిన స్టేషనులలో ప్రదర్శింపబడియున్నవి.

హైద్రాబాద్‌లో క్యాలెండర్ల ప్రింటింగ్

స్థానిక ఉచిత డెలివరీ సౌకర్యముతో సరసమైన ధరలకు నూతన డిజైనుల ఆఫ్‌సెట్ క్యాలండర్లు.

14×10 ప్రత్యేక ప్యాడ్ తేదీలవి 1,000 కి రు. 180/-
14×10 క్యాలెండర్లపై తేదీల ప్రింటింగువి 1,000 కి రు. 150/-
20×15 ప్రత్యేక ప్యాడ్ తేదీలవి 1,000 కి రు 290/-
20×15 క్యాలెండర్లపై తేదీల ప్రింటింగువి 1,000 కి రు. 250/-

నారాయణ్ & కంపెని

క్యాలెండర్ల తయారుచేయువారు మరియు ప్రింటర్లు
పాతకబుతర్‌ఖాన, హుస్సేనిఆలమ్,
(B. A. P.) హైద్రాబాద్-2.

పురుషులకు, ఉలెన్, సిల్క్ రాయన్ మరియు నూలు సూటింగులు,

షర్టింగులు మొదలగునవి నూతన డిజైనులలో వచ్చినవి!

మహమ్మద్ యూసస్ అండ్ సన్స్

అబిడ్‌రోడ్, హైద్రాబాద్- (ఆం. ప్ర)
ఫోన్: 5142.

వివిధరకములలో విన్నీ వస్త్రము లభించును.
B. A. P.

Edited Printed and Published by N. Narothan Reddy M. A. for the Golkonda Publication Ltd Atthe Golkonda Printing Press Hyderabad (A.P)

టెలిఫోన్ నెం. 5904, 5905, 5906. టెలిగ్రామ్:- "బృందావన్"

నేడే ప్రారంభించబడుచున్నది!

★ బృందావన్ ★

(భోజన, వసతిగృహం)

ప్రతి గదికి టెలిఫోన్, వేడినీళ్ళ హీటరు, స్నానాలగది మొదలగు అధునాతన సౌకర్యాలతో అందంగా అలంకరించబడిన 105 గదులు.

* * * *

రుచికరమైన పదార్థాలు నిపుణులైన సేవకులు.



విందులకు వినోదాలకు అనువుగా, శోభాయమానంగా అలంకరించబడిన రూఫ్ గార్డెన్.

ఎయిర్ కండిషన్ గదులు

కార్లు నిలిపేందుకు విశాలమైన ఆవరణ.

మేనేజింగ్ పార్టనర్, చింతపల్లి అచ్చయ్య

నగరానికి మధ్యలో, అన్ని కార్యాలయాలకు అందుబాటులో ఉన్నది.

ఆబిడ్‌సర్కిల్ స్టేషన్ రోడ్, హైద్రాబాద్: ఆంధ్ర ప్రదేశ్.

SABA, H. B-1.

11-11-1960 (శుక్రవారం)

సా॥ 2-30 నుండి గొప్ప విడుదల

భక్తుని యొక్క బృహత్తర గాథాచిత్రము

జి. వి. ఎస్. ప్రొడక్షన్స్

భక్తరఘునాథ్

(తెలుగు)

: తారాగణం :

జమున, సూర్యకాంతం, కాంతారావు, నాగయ్య, రేలంగి.

దర్శకత్వం : సముద్రాల.

సంగీతం : ఘంటసాల.

ఒకే పర్యాయం :

కమల్ హైద్రాబాదు | చిత్రా సికింద్రాబాదు | లక్ష్మి వరంగల్

(Trupix) —మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.